సంక్షేమ పథకాల వారధి సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర-రామసముద్రం: సంక్షేమ పథకాలకు వారధి సీఎం చంద్రబాబు అని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష కొనియాడారు. సోమవారం అయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా మంజూరైన ఫౌజ్ పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో గఫూర్, నాయకులు కృష్ణంరాజు యాదవ్, తిప్పన్న, చలపతినాయుడు, ముని వెంకటస్వామి, రాజేష్ రాజశ్రీ మెడికల్స్ పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, కృష్ణమూర్తి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా ఆల్బెండజోల్ మాత్ర పంపిణీ

విశాలాంధ్ర-రాయచోటి: వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించబడుతుందని, పిల్లలు, కిశోర బాలలకు ఉచితంగా ఆల్బెండజోల్ మాత్ర పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | **అన్నమయ్య జిల్లా**

మంగళవారం, 5 ఆగస్టు 2025 — 8 పేజీలు

ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను, ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

- దర్జాగా 8.77ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా
- అధికార పార్టీ నేతగా చలామణి అవుతున్న ఆక్రమణదారుడు
- పట్టించుకోని మండల రెవెన్యూ యంత్రాంగం

కబ్జాకు కాదేది అనర్హం

విశాలాంధ్ర-అట్లూరు

కబ్జాకు కాదేది అనర్హం అని ఆక్రమణదారులు రుజువు చేస్తున్నారు. గజం భూమి కనబడితే కబ్జా చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో 8.77 సెంట్లు ప్రభుత్వ భూమి దర్జాగా ఒక నాయకుడు ఆక్రమించుకొని సాగు చేస్తున్నప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారులు పట్టించుకోక పోవడం పట్ల తీవ్ర అనుమానాలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆక్రమణ ఎక్కడో మారుమూల ప్రాంతంలో జరిగిందంటే పొరపాటు పడినట్లే. బద్వేల్ నియోజకవర్గంలోని అట్లూరు మండలం మాడపూర్ సమీపంలో ఉన్న భూమి కావడం విశేషం. ప్రస్తుతం ఈ భూమి ధర మార్కెట్ విలువ ప్రకారం రూ.50 లక్షలు ఉండగా ఇంతటి విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల కబంధ హస్తాల నుండి స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తరువాయి 2లో

కుయుక్తులు కుతంత్రాలతో ఎన్నటికీ గెలువలేరు..

- పోలీసులను అడ్డుపెట్టుకుని గెలవాలనుకోవడం అప్రజాస్వామికం
- దమ్ముంటే ప్రజాస్వామ్య బద్ధంగా రండి
- టిడిపి నాయకులకు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు సవాల్

2లో

సీమను సస్యశ్యామలం చేయడమే బనకచర్ల ప్రాజెక్టు

- అవగాహనలేకుండా తెలంగాణ మంత్రులు మాట్లాడటం అవివేకం
- ఈ ఐదేళ్లలో వైసిపి నాయకులు ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచారా..
- రాచమల్లుకు ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి సూటి ప్రశ్న

2లో

గెస్ట్ ఫ్యాకల్టీల నియామకానికి ఇంటర్వ్యూలు నేడు

విశాలాంధ్ర-కడప వైవీయూ: యోగి వేమన యూనివర్సిటీ పీజీ కళాశాలలోని ఎంబీఏ విభాగానికి గెస్ట్ ఫ్యాకల్టీల నియామకం కోసం ఈ నెల 5వ తేదీ ఉదయం 11.00 గంటలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ తెలిపారు. అర్హత ప్రమాణాలు ఉన్న ఆసక్తిగల అభ్యర్థులు బయో-డేటా అలానే సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ పత్రాలతో నేరుగా ఎంబీఏ శాఖలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

సహకార సంఘం అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: సహకార సంఘం అభివృద్ధి, రైతుల ప్రయోజనాలు వాటి లక్ష్యాలను సాధించడానికి, నూతనంగా ఎన్నికైన చైర్మన్‌లు, డైరెక్టర్లు కృషి చేయాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి అన్నారు. కలికిరి, కలకడ, పీలేరు మూడు మండలాలకు సింగిల్ విండో సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లను ఎన్నుకోవడం జరిగింది. కలికిరి నుండి నల్లారి చంద్రకుమార్ రెడ్డి, డైరెక్టర్లుగా అల్లా బకష్, సుబ్బయ్య పీలేరు అధ్యక్షులు యల్లెల రెడ్డెప్ప రెడ్డి, డైరెక్టర్‌లుగా గూడ రేవుపల్లి పుల్లయ్య, పీలేరు నుండి అమానుల్లా కలకడ అధ్యక్షులు మద్దిపట్ల వెంకటరమణ నాయుడు, డైరెక్టర్‌లుగా నడిం చర్ల నుండి గిరిజమ్మ, కోన నుండి వెంకటరమణను ప్రకటిస్తూ, ఎమ్మెల్యే సమక్షంలో సంబంధిత అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయ రంగంలో అన్ని విధాల రైతులకు వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి కావాల్సిన సబ్సిడీ యంత్రాలు, పరికరాలు, రుణాలు లాంటి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పలు పథకాలతో పాటు సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. నూతనంగా ఎన్నికైన సహకార సంఘం అధ్యక్షులు, సభ్యులు మాట్లాడుతూ రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

సంక్షిప్త వార్తలు

పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నగదు ఇప్పించండి

విశాలాంధ్ర-పెద్ద తిప్పసముద్రం: భూమి ఉన్న ఆన్లైన్లో చూపడం లేదని నెపంతో పి ఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నగదు జమ కాలేదని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పెద్ద తిప్ప సముద్రం మండలం పిటిఎం గ్రామానికి చెందిన శేషాద్రి వెంకటరమణ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. తన పేరుతో పట్టాదారు వాసు పుస్తకం, వన్ బి అడంగల్ ఉన్న తనకు అన్నదాత సుఖీభవ లబ్ధి చేకూరాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తన పేరుతో 40 సెంట్లు వ్యవసా య భూమి ఉంది. గత ప్రభుత్వంలో భూ ముల రీసర్వే జరిగి ఉంది. అప్పటినుండి తన పేరుతో ఉన్న భూమి ఆన్లైన్లో భూమి లేదని చూపుతుండడంతో సరి చేయాలని అధికారులు చుట్టూ తిరుగుతున్న పట్టించు కోవడం లేదన్నారు. గతంలో నాకు పీఎం కిసాన్ రైతు భరోసా కింద 14వ విడత వరకు నగదు జమ అయ్యేదని. ఆరు విడతల నుండి నగదు జమ కావడం లేదని వ్యవసాయ శాఖ అధికారుల వద్ద తన గోడును చెప్పుకున్న వ్యవసాయ శాఖ అధికారులు సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతు తెలిపాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నగదు జమ అయ్యేందుకు కృషి చేయాలని కోరుతున్నాడు.

కాక రేపిన వైఎస్ఆర్సిపి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండల జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో జోరుగా ఎంపీ అవినాష్ రెడ్డి ప్రచారం కొనసాగించారు. సోమవారం అచ్చవెల్లి గ్రామంలో జడ్పిటిసి అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డితో కలిసి విస్తృతంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి వైఎస్ఆర్సిపి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీ అవినాష్ రెడ్డి ఓటర్లను కోరారు. దశాబ్ద కాలం నుండి ప్రజల మాకు అండదండలుగా ఉంటూ వచ్చారని ఈనాడు టిడిపి కుతంత్ర రాజకీయాలతో పులివెందుల రూరల్ జెడ్పిటిసి స్థానానికి ఎలక్షన్ రావడం జరిగిందని, వారి అధికారా దాహానికి దౌర్జన్యానికి మనం ఓటుతో దీటైనా సమాధానం చెప్పాలన్నారు. మీరంతా మా వైపే ఉన్నారని గట్టిగా నమ్ముతూ మీ అమూల్యమైన ఓటుతో వైఎస్ఆర్సిపి అభ్యర్థిని గెలిపించాలని కోరుకుంటున్నాను అన్నారు.వైసిపి జెడ్పీటీసీ అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి భారీగా వైసిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కుయుక్తులు కుతంత్రాలతో ఎన్నటికీ గెలువలేరు..

విశాలాంధ్ర-పులివెందుల: కుయుక్తులు కుతంత్రాలతో ఎన్నటికీ గెలువలేరు.. పోలీసులను అడ్డుకుని విజయం సాధించడం అప్రజాస్వామికం.. దొడ్డిదారిన రాజకీయాలు చేయడం ప్రజలు ఎర్రోళ్లుకారు.. దమ్ము ధైర్యం ఉంటే ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికలకు రావాలంటూ టిడిపి నాయకులకు ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి సవాల్ విసిరారు. పులివెందుల పట్టణంలోని వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంతలో మూగజీవాలను కొనుగోలు చేస్తే జనం ఊరికే వదలిపెట్టరన్నారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో వైఎస్ కుటుంబ సభ్యులు నిలిచే ఉంటారన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసిపి బలపరచిన అభ్యర్థి తుమ్మల మహేశ్వరరెడ్డి భారీ మెజారిటీతో గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తంచేశారు. 9 నెలల కోసం ఎలక్షన్లకు టిడిపి పార్టీ నేతలు నానా తంటాలు పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని పోలీసులను అడ్డం పెట్టుకోకుండా జడ్పిటిసి రూరల్ ఎన్నిక ప్రజాసంపదంగా జరిపించేందుకు టిడిపి నేతలు సిద్ధమా అని మరోమారు సవాల్ విసిరారు. చంద్రబాబు నాయుడు కుతంత్ర రాజకీయాలకు పాల్పడుతన్నారని ఆరోపించారు. పులివెందులలో జగన్మోహన్ రెడ్డిని దెబ్బతీయాలని ఉద్దేశంతో నాయకులను అడ్డదారులలో వాడుకుంటున్నారని ప్రజలు మేలు చేసిన వారిని ఎన్నటికీ మర్చిపోరని తిరిగినా తిరగకున్నా ప్రజలు వైఎస్ ఆర్సిపి పార్టీ అభ్యర్థిని గెలిపిస్తారని చెప్పారు. చనిపోయిన వారి స్థానంలో రాజకీయ సంస్కృతిని పాటించి పోటీ నిలబెట్టకూడదనే ఇంగిత జ్ఞానము లేని టిడిపి నాయకులకు ప్రజల బుద్ధి చెప్పి ఇంటికి పంపించాలన్నారు. ప్రజలు ఇచ్చే తీర్పుతో అటు చంద్రబాబు నాయుడుకు టిడిపి పార్టీకి దెబ్బ కొట్టాలన్నారు. టిడిపి నాయకుల అధికార దుర్వినియోగానికి పాల్పడి ఎలాగైనా పులివెందుల జడ్పిటిసి రూరల్ అభ్యర్థిని గెలిపించుకోవాలని ఉద్దేశంతో ఎన్నో అడ్డదారులు తొక్కుతూ వైఎస్ఆర్సిపి నాయకులు భయభ్రాంతులను చేసేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ఇలాంటి కుట్రలకు కాలం చెల్లిందన్నారు. ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికలంటూ జరిగితే వైసిపి అభ్యర్థి హేమంత్ విజయం తథ్యమన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సీమను సస్యశ్యామలం చేయడమే గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు లక్ష్యం

విశాలాంధ్ర-పులివెందుల: కరువు పీడిత ప్రాంతమైన రాయలసీమను సస్యశ్యామలం చేయడమే గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు లక్ష్యమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కానీ ఈ ప్రాజెక్టు నిర్మాణం విజయంలో తెలంగాణా మంత్రిలు భట్టి, పొన్నం,, ఉత్తమ్‌లు అవగాహనా లేకుండా మాట్లాడటం అవివేకమన్నారు. పులివెందుల పట్టణంలోని ఆయన వ్గృహంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఏటా గోదావరి నది నుంచి 3వేల టిఎంసిల వరదనీరు సముద్రంలో కలుస్తోందన్నారు. వృధాగా వెళ్లే నీటిలో కేవలం రెండు వందల టిఎంసీల నీటిని మాత్రమే పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా వాడుకోవడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. అదే తెలంగాణాలో 250టిఎసీల నీటి సామర్థ్యంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారన్నారు. దీని వల్ల దిగువ రాష్ట్రమైనా ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరుగుతుందని తెలిసినా కూడా నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న సమయంలో తెలుగు ప్రజలు ఏ ఒక్కరూ అభ్యంతరం తెలుపలేదన్నారు. కానీ నేడు బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణా కాంగ్రెస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు నానాయాగీ చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ సరిహద్దు తర్వాత సీలేరుమరికొన్ని ప్రాజెక్టులు వరద సమయంలో గోదావరి ఉగ్రరూపం దాలుస్తుందన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబు కూడా బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కేవలం వృధాగా వెళ్తున్న నీటిని మాత్రమే వినియోగించుకుంటున్నామని ఉభయ తెలుగు రాష్ట్రాలకు అన్యాయం జరుగదన్నారు. కానీ లోకేష్ వ్యాఖ్యలను తెలంగాణ వాదులు తప్పు పట్టడం వారికున్న అజ్ఞానినికి నిదర్శనమన్నారు.

- ఈ ఐదేళ్లలో వైసిపి నాయకులు ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచారా..

ఐదేళ్ల జగన్ పాలనలో ఎక్కడైనా ఎప్పుడైనా వైసిపి నాయకులు ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచారా అంటూ ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఆ మేరకు ఆయన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలపై రాచమల్లు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఆయన మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనతో స్థానిక సంస్థల ఎన్నికలకు సబంధించి వైసిపి నాయకులందరూ అప్రజాస్వామిక పద్ధతిలో గెలిచారన్నారు. నామినేషన్లు వేయకుండా అడ్డుకోవం, బెదిరించడం, బరితెగించడం, అన్యాయాలకు పాల్పడటం వైసిపి నాయకులకే చెల్లిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయా అంటూ రాచమల్లు గుండెలమీద చేయి వేసుకుని చెప్పాలని సవాల్ విసిరారు. రాచమల్లు వ్యాఖ్యలు చూస్తే గుమ్మడికాయల దొంగ అంటే బుజాలు తమిడి చూసుకున్నట్లు అన్న చందంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఎన్నికలు అప్రజాస్వామికంగా జరిగాయని ఆరోపించారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగాయని, అందుకు ప్రజలు కూడా టిడిపికి అనుకూలంగా తీర్పునిచ్చారన్నారు. త్వరలో జరుగబోయే జెడ్పీటీసి ఉప ఎన్నికలు కూడా ప్రశాంత వాతావరణంలోనే జరుగుతాయన్నారు. ఇందులో రాచమల్లు కంగారు పడాల్సిన అవసరంలేదని హితవు పలికారు. వైసిపి మాదిరి నీచ, నికృష్ట రాజకీయలకు పాల్పడదన్నారు. టిడిపి ఎప్పుడు కూడా నిబద్ధతతో పని చేస్తుందని ఆయన వెల్లడించారు. నాయకులు తూగుట్ల రాఘవరెడ్డి, బొజ్జా మైసూరారెడ్డిలు పాల్గొన్నారు.

కబ్జాకు కాదేది అనర్హం

మొదటి పేజీ తరువాయి

ఈ భూమికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మాడపూర్ గ్రామంలో సర్వే నెంబరు 1049/2లో 8.77 సెంట్లు ప్రభుత్వ భూమి ఉంది. మా డపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఈ భూమిపై కన్ను పడింది. అనుకున్నదే తడవుగా గత వైసీపీ ప్రభుత్వంలో ఒకరు 5 ఎకరాల భూమిని అక్రమించి సాగు చేసుకున్నాడు, మరొకరు అదే గ్రామానికి చెందిన వ్యక్తి 3 ఎకరాలు సాగులోకి తెచ్చుకు నీ 16/8/2019 సంవత్సరము లో ఎలాంటి " డి.కె.టి ఆధారాలు లేకున్నా1049/2 లో 5 ఎకరాలు ముటేషన్ చేయించుకున్నారు. దీంతో ఈ వ్యవహారాన్ని గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిం చారు. అప్పటికే ఆ ప్రభుత్వ భూముల్లో ఆక్రమణదారుడు సాగు చేస్తున్నడంతో గ్రామానికి చెందిన వైసీపీ నేతను ఆశ్రయించి కాపాడుకున్నాడు. మరలా ఈ భూమి వ్యవహారం రెవెన్యూ అధికారులకు తెలపడంతో 9/4/2021 తేదీన సదరు భూమిని తాసిల్దార్ హెూల్డ్ లో పెట్టారు. తదనంతరం ఈ ప్రభుత్వ భూమి వ్యవహారం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో మండల రెవెన్యూ అధికారులు ఆక్రమణదారుడి నుండి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఏడాది క్రితం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామానికి చెందిన ఇరువురు తెదేపా నేతల సహకారంతో తిరిగి ఇదే ప్రభుత్వ భూమిని 22/2/2025 వ తేదీన మరలా మ్యుటేషన్ చేయించుకుని అక్రమించుకొని సాగు మొదలుపెట్టాడు. ఈ విషయంపై ప్రశ్నిస్తున్న స్థానికులను సదరు అక్రమణదారుడు టీడీపీ నేతగా చెప్పుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఎంతో విలువైన ప్రభుత్వ భూమిని దర్జాగా అక్రమణ చేసినప్పటికీ రెవిన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం పట్ల పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక టీడీపీ నేతల సహకారంతో పాటు రెవెన్యూ అధికారుల లోపాయికారి సహకారం కూడా ఉండడం వల్లే ఇంతటి విలువైన భూమి దర్జాగా ఆక్రమించాడనే విమర్శలు లేకపోలేదు. వాస్తవానికి ప్రభుత్వ భూములను పరిరక్షించా ల్సిన బాధ్యత రెవెన్యూ యంత్రాంగంపై ఉంది. ప్రస్తుతం అధికారులు ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆయా భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయడం వంటివి చేస్తుంది. ఈ విధంగా చూసుకుంటే ఈ ప్రాంతంలో ఒక్కొక్కరికి ఎకరా చొప్పున ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తే 9 మంది పేదలకు భూములు అందించే అవకాశం కూడా ఉంది.

తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు ఒకపక్క ప్రభుత్వ స్థలాలను మరోపక్క రైతుల వద్ద నుండి స్థలాలు కొనుగోలుకు జిల్లా అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు సూచిస్తుంటే మండల స్థాయిలో మాత్రం ప్రభుత్వ భూములను పరిరక్షించే విషయంలో రెవెన్యూ యంత్రాంగం విఫలమైందని చెప్పవచ్చు. ఇటువంటి విలువైన భూములను స్వాధీనం చేసుకొని కంచె వేసి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిన మండల రెవెన్యూ యంత్రాంగం మిన్నకడిపోవడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తున్నది.

ఇప్పటికైనా ఈ భూమి విషయంలో జిల్లా అధికారులు స్పందించి ఆక్రమణదారుడి నుంచి స్వాధీనం చేసుకొని ఇతరులు ఎవరూ. ఆక్రమించకుండా ప్రభుత్వ భూమి రక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ వ్యవహారంపై రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే విడుదల చేయాలి

- తులసిరెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-వేంపల్లి: 15వ ఆర్థిక సం ఘం నిధులను వెంటనే విడుదల చేయా లని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి డిమాండ్ చేశారు. వేంపల్లిలో సోమవా రం ఆయన మీడియాతో మాట్లాడుతూ కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్నట్లుంది కూటమి ప్రభుత్వ వైఖరి అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. సోమ వారం వేంపల్లిలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ గతంలో వైకాపా ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులను గ్రామ పంచాయతీలకు విడుదల చేయకుండా దారి మళ్ళించి గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసిందని కూటమి పార్టీలు విమర్శించాయని, ప్రస్తుతం అదేపని కూటమి ప్రభుత్వం చేయడం శోచనీయమని తులసి రెడ్డి అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను రూ.2109కోట్లు రాష్ట్రానికి విడుదల చేసిందన్నారు. 10 రోజుల లోపల ఆ నిధులను ాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు బదలాయించాల్సి ఉందన్నారు. 10నెలలు అయినప్పటికీ టిడిపి కూటమి ప్రభుత్వం బదలాయించ లేదన్నారు. గ్రామ పంచాయతీలు నిధులు లేక పారిశుధ్యం పడకేసిందన్నారు. మురికి కూపాలుగా తయారయ్యాయని, అంటు వ్యాదులు ప్రభలుతున్నాయని ఆరోపించారు. వేంపల్లి గ్రామ పంచాయతీలో 60మంది పారిశుధ్య సిబ్బందికి 4 నెలలుగా జీతాలు ఇవ్వలేదని దీంతో వారు సమ్మె చేస్తున్నారన్నారు. పంచాయతీ మురికి కూపంగా తయారయిందని, రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీల పరిస్థితి ఇలాగే ఉందన్నారు. 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ2109 కోట్లను వెంటనే ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

జారిపడి విద్యార్థికి గాయాలు

విశాలాంధ్ర-పెద్దతిప్ప సముద్రం: ప్రమాదవశాత్తు తరగతి గదిలో జారి పడటంతో విద్యార్థికి గాయాలైన సంఘటన బూ ర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగింది. ఆవుల రెడ్డిపల్లి కి చెందిన మల్లికార్జున ఆరవ తరగతి చదువుతున్నాడు. ప్రమాదవసత్తు తరగతి గదిలో కాలుజారి క్రింద పడటంతో చెయ్యి విరిగింది. 108వాహనంకు కాల్ చేయడంతో సిబ్బంది పైలెట్ రాజు, ఈఎంటి సాంబశివ విద్యార్థిని బి కొత్తకోట ప్రభుత్వ తరలించారు. అక్కడి వైద్యుడు సూచన మేరకు మదనపల్లి ఆసుపత్రి ఆసుపత్రిలో చికిత్సలు అందిస్తున్నారు. విద్యార్థికి గాయాలైన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గానీ ఉపాధ్యాయులు గాని పట్టించుకోలేదని విద్యార్థి తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థికి ఎలా ఉందని పరామర్శ కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రమాదం జరిగితే ఉపాధ్యాయులు దగ్గరుండి చికిత్సలు అందించాల్సింది పోయి నిర్లక్ష్యంపై విద్యార్థుల తండ్రులు పెదవి విరుస్తున్నారు.

నాణ్యమైన విద్యే లక్ష్యం

విశాలాంధ్ర-గాలివీడు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం అని ఎంపిడిఓ చంద్రమౌళీశ్వర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజాపరిషత్ సభాభావనంలో విద్యా సంబంధిత కార్యక్రమాలపై ఎంఈఓలు నాగరాజు, శ్రీనువాసులు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఎన్రోల్మెంట్, ప్రగతి, మన బడి మన భవిష్యత్, మధ్యాహ్న భోజనం, పిల్లల డ్రాపౌట్స్, రోగ నిరోధక, రక్తహీనత పరీక్షలు, వైద్య సామాగ్రి, పాఠశాల మరుగుదొడ్ల నిర్వహణపై చర్చించారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల ఎప్పుడు: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400కోట్లు విడుదల చేయాలని, పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయం వద్ద మహాధర్నా కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్, మాధవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద విద్యార్థుల కష్టాలు తీరుస్తాను విద్యార్థులను ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ డబ్బులు ప్రభుత్వం వచ్చిన రెండు నెలల లోపే విద్యార్థులకు ఖాతాలలో జమ చేస్తామని హామీ ఇచ్చిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న కూడా నేటికీ ఎందుకు జమ చేయలేదని మండిపడ్డారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో మీరు ప్రకటించిన రియంబర్స్మెంట్ డబ్బులు కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమా లేక విడుదల ఉందా అని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువులను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లా గర్ల్స్ కన్వీనర్ భవిత నాయకులు అహ్మద్, గణేష్, సాయికిరణ్, నవదీప్, నారాయణ శ్రీకాంత్, కిరణ్ కుమార్, నాగార్జున, ఠాగూర్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మారెడ్డి లతారెడ్డి విజయం ఖాయం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థి మా ఒడ్డి లతారెడ్డి విజయం ఖాయమని బిజెపి నేత కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే లతారెడ్డి విజయానికి సోపానం అన్నారు. ఏడాదిలోనే సూపర్ పరిపాలన అనిపించుకున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అని అన్నారు. కూటమి అభ్యర్థుల విజయాలను ఎవరు ఆపలేరు అన్నారు. మాకు ప్రధానంగా వైసిపి నే పోటీ అన్నారు. పులివెందుల జడ్పిటిసి పరిధిలోని అన్ని గ్రామాలలో కూటమికి బలమైన ఓటు బ్యాంక్ ఉందన్నారు. ఈనెల 12వ తేదీన జరుగనున్న పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ప్రత్యర్థులపై కూటమి అభ్యర్థిని మారెడ్డి లతారెడ్డి తప్పకుండా గెలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ముగిసిన భాగవత సప్తాహం

విశాలాంధ్ర-సింహాద్రిపురం: పులివెందుల నియోజకవర్గం కసనూరు గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి చెన్నకేశవ స్వామి ఆలయంలో వారం రోజులపాటు నిర్వహించిన భాగవత సప్తాహం కార్యక్రమం సోమవారం విజయవంతంగా ముగిసింది. సందర్భంగా మంత్ర పుష్పం, కలశ పహో ప్రదర్శన, భాగవత పండితులకు సత్కారం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిన్న శివారెడ్డి, నారాయణరెడ్డి, పాపిరెడ్డి, రంగనాథ్, గంగిరెడ్డి, సాంబశివారెడ్డి, రామలింగారెడ్డి, విజయకుమార్ శర్మ, ప్రొద్దుటూరు గురుదేవ్ రామిరెడ్డి, గోపాల కృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ప్రతిష్టాపన

సింహాద్రిపురం మండలం కసనూరులో శ్రీ కాశీ విశ్వేరాలయంలో అర్చకులు కోడూరు జానకీరామ్ శర్మ, వవీంద్రస్వామిల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ సోమవారం ధ్వజస్తంభన ప్రతిష్టా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. 35 అడుగుల పొడవు 18టన్నులు బరువు గల ఈ ధ్వజస్తంబన్ని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నుంచి తెప్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు, దాతల సహాయ సహకారాతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకులంలో స్పాట్ ప్రవేశాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతం బెస్తవారిపల్లె సమీపంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్పాట్ ప్రవేశాటకు ఆహ్వానం పలికినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ 5నుంచి10వ తరగతి వరకు ఇంకా కొన్ని సీట్లు మిగిలివున్నాయన్నారు. మొత్తం 24సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు మరిన్ని వివరాల కోసం 9704550134 సెల్ నంబర్లను సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలి

- పిఆర్ఎస్ వైఎఫ్ ఆధ్వర్యంలో డిఆర్ఓ విశ్వేశ్వరనాయుడుకి వినతి

విశాలాంధ్ర-కడప: అధిక ఫీజులు వసూలు చేస్తున్నా బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాలల గుర్తింపును రద్దు చెయ్యాలని ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ విశ్వేశ్వరనాయుడుకి వినతి పత్రం అందజేశారు. పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ ఖాజీపేట మండల పరిధిలో బీరం శ్రీధర్ రెడ్డి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, కడప నగరంలోని జిల్లా పరిషత్ ఆవరణంలో ఉన్న బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాలలో విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వ నిబంధనలు, ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలను ధిక్కరిస్తూ ఐఐటీ నీట్, కోచింగ్లు ఇస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి, విద్యార్థులకు ర్యాంకులు వస్తాయని ఆశ చూపి వారి దగ్గర నుండి వివిధ రకాల ఫీజులు పేరుతో సుమారు 25 0000 వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యార్థులను మానసికంగా విధేస్తున్నారని, కళాశాలలోనే బుక్స్ యూనిఫామ్ అమ్ముతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా జిల్లా పరిషత్తు ప్రాంగణంలో కళాశాల నిర్వహిస్తున్నారని, పలుమార్లు ఇంటర్మీడియట్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాలలపై ఎటువంటి చర్యలు లేవని,కావున తక్షణమే బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాలలపై విచారణ జరిపించి గుర్తింపు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశా రు. పిఆర్ఎస్ వైఎఫ్ నగర నాయకులు వెంకట గోపి,శశాంక్, రిజ్వాన్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులను ప్రారంభించిన శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలోని మారుతీ నగర్ ఆరవ రోడ్డులో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పనులను టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి సోమవారం కాలువ పనులకు పూజలు చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో స్థానిక ప్రజలు మురుగు నీటి సమస్యను తన దృష్టికి తెచ్చారని, అధికారంలోకి రాగానే సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తామని చెప్పి, ఇప్పుడు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. డివిజన్ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, రంజిత్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆయకట్టు రైతులకు వర ప్రసాదినిలా.. పింఛా ప్రాజెక్టు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలో ముడుంపాడు పంచాయతీలోని యర్రపురెడ్డి ఆదినారాయణ రెడ్డి జలాశయం,దిగువ భాగంలో ఉండే ఆయకట్టు రైతులకు వరప్రసాదనిలా ఆదుకుంటుందని రైతు సంఘం నాయకులు అమృ నాయక్ తెలిపారు.నివర్ తుఫాన్ కారణంగా పించా ప్రాజెక్ట్ కొట్టుకుపోవడంతో గత ఐదు సంవత్సరాలు కాలం పాటు రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని ఈ ఏడాది రెండు పంటలు వచ్చేలా ప్రాజెక్టు దిగువ ఉండే రైతులను ఆదుకుంటుందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ ఏడాది ఖరీఫ్‌లో భాగంగా పించా ప్రాజెక్ట్ కుడి కాలువ కింద సుమారు 200 ఎకరాలు,సాగు ఎడమ కాలువ కింద సుమారు 300 ఎకరాలకు పైన ఆయకట్టు రైతులు వరి నాట్ల సాగు చేస్తున్నట్లు పించా ప్రాజెక్ట్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.నాగేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రాజెక్టులో నీరు తక్కువగా ఉన్న కారణంగా 500ఎకరాలకు సాగునీరు అందించాలని కుడి ఎడమ కాలువలకు నీరు వదులుతున్నట్లు రైతులకు తెలియజేశాము, అయితే గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరడంతో, ప్రాజెక్టులో 60% నీరు నిలువ ఉందని దీంతో మరిన్ని ఎకరాలు రైతులు సాగు చేసుకునే వెసులుబాటు కలుగుతుందని ప్రతి ఆయకట్టు రైతుకు నీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా వివరాల ప్రకారం మండల వ్యాప్తంగా ఇప్పటివరకు వర్షాధార పంటలు వరి సాగు 20ఎకరాల 42సెంట్లు సాగులో ఉందని, అలాగే డ్రాగన్ ఫ్రూట్ మూడు ఎకరాల, 15 సెంట్లు సాగు చేసినట్లు తెలిపారు,అలాగే మండల వ్యాప్తంగా మామిడి పంట 360 ఎకరాల12 సెంట్లు, ఇప్పటివరకు వేరుశనగ పంట 60 ఎకరాల 46 సెంట్లు సాగులో ఉన్నట్లు తెలిపారు,ఈ ఖరీఫ్ సీజన్ గడువు సెప్టెంబర్ 15 వరకు ఉన్నట్లు తెలిపారు. అడపాదడపా కురుస్తున్న వర్షాలకు రైతులకు కొంతమేర ఉపశమనం దొరికిందానే చెప్పాలి,ఏది ఏమైనా రైతు బాగుంటేనే, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది.

ఆదిత్య విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-మదనపల్లి: ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఫస్ట్ బీటెక్ విద్యార్థులకు సోమవారం ఓరియంటేషన్ ప్రోగ్రాంఘనం నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని మీరు కళాశాలలో అడుగుపెడుతున్న ఈ మొదటి రోజే మీ లక్ష్యాలను ఖరారు చేసుకోవాలని విద్యార్థులు తమను తాము నిరంతరం మెరుగు పరచుకుంటూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలనే దిశగా నడవాలని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ రాయుడు మాట్లాడుతూ కళాశాలలో పాఠ్య పద్ధతులను మరియు ప్రయోగిక శిక్షణలో సమతుల్యత చాలా ముఖ్యమైనదని విద్యార్థులు నైతిక విలువలతో పాటు సాంకేతిక నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలి అని మా బోధనా సిబ్బంది అందరూ విద్యార్థుల ప్రగతికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని చెప్పారు. డాక్టర్ వివిఎన్ భాస్కర్ డీన్ అకాడమిక్స్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కానిది అని ప్రాజెక్టులు ఇంట్రీషిప్‌లు పరిశోధనలో చురుగ్గా పాల్గొనడం ద్వారా మీకు మంచి అవకాశాలు లభిస్తాయి అని అలాగే విద్యార్థులు శ్రమ సమయపాలన అలవర్చుకోవాలని ప్రోత్సహించారు. డాక్టర్ అమర్నాథ్ రెడ్డి విభాగధిపతి హెచ్అండ్ఎస్ డిపార్ట్మెంట్ మాట్లాడుతూ మొదటి సంవత్సరం అనేది విద్యార్థులకు బేసిక్ ఫౌండేషన్ అని మేము మీకు మౌలిక, సైన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాల్లో బలమైన పునాది కల్పిస్తామని ప్రతి విద్యార్థి తన సామర్థ్యాన్ని గుర్తించుకొని ముందుకు సాగాలని, అలాగే మొదటి సంవత్సరం సబ్జెక్టులను విద్యార్థులకు వివరించారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డి, ప్రెసిడెంట్ నాగ మల్లారెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి కళాశాల న్యూస్ లెటర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విభాగాధిపతిలూ, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

"నా చిన్నతనం నుంచే పోలీస్ కావాలన్న కోరిక నా మనసులో నాటుకుపోయింది. ఆశతో చిన్నప్పుడు నుంచే ప్రణాళిక వేసుకొని చదువుల్లో ముందుకు సాగాను. ఉన్నత విద్య పూర్తయ్యాక ఉద్యోగాన్ని సాధించి ప్రజా సమస్యల పరిష్కారానికి పాటు పడాలనేదే నా లక్ష్యం వైపు అడుగులేస్తున్నా.. ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేయాలనే ఈ కొలువు సాధించాను."

విశాలాంధ్ర ప్రత్యేక ఇంటర్వ్యూలో సింహాద్రిపురం ఎస్ఐ జగ్గలి రవికుమార్ ముఖాముఖి

ప్రభుత్వ గురుకులంలో ఆరో తరగతి చదివే సమయంలో ఎస్ఐ కొలువు లోసాధించాలని నిర్ణయించుకున్నా. 2015లో ఎస్ఐ కొలువు సాధించాను.

విశాలాంధ్ర-సింహాద్రిపురం

అకుంఠిత దీక్షతో..

పోలీస్ కావాలన్న ఆకాంక్షతో.. ప్రజా సేవే లక్ష్యంగా కొలువులోకి.. ఎస్ఐ జగ్గలి రవికుమార్

జిల్లా:	కర్నూలు
మండలం:	పత్తికొండ
గ్రామం:	పుచ్చకాయల మాడ
నాన్న:	అంజనయ్య - పోస్టల్ శాఖలో విశ్రాంత ఉద్యోగి
అమ్మ:	రామలక్ష్మి, గృహిణి
అన్న:	హైదరాబాదులో సాఫ్ట్ వేర్
తమ్ముడు:	కర్నూలు జిల్లాలో లా ప్రాక్టీస్

విశాలాంధ్ర: ప్రస్తుతం యువతకు మీరిచ్చే సందేశం ఏమిటి?

ఎస్ఐ: యువత సరైన లక్ష్యం నిర్దేశించు కోవాలి. దాన్ని సాధించేందుకు ఇష్టంతో శ్రమించాలి. సామాజిక మాధ్యమాలలో సమయం వృధా చేయరాదు. వ్యక్తిగతంగా తమ ఉన్నతికి దోహదపడేలా అంతర్జాలాన్ని వినియోగించుకోవాలి. యువత ప్రస్తుతం సినిమాల ప్రభావం ఎక్కువగా ఉంది. యువత తమ ఉజ్వల భవిష్యత్తుపైన శ్రద్ధ ఉంచి మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి. చెడు వ్యసనాలకు, నేరాలకు యువత దూరంగా ఉంటూ ప్రతి ఒక్కరి గమ్యంలో ఆటంకాలు సృష్టించే వాళ్ళు ఉంటారు. అలాంటి వారికి విజ్ఞతతో దూరంగా ఉండాలి. విజయం సాధించేవర కు పట్టుదలతో ముందుకు సాగాలి.

విశాలాంధ్ర: బహిరంగ ధూమపానం, మద్యపానంపై ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఎస్ఐ: బహిరంగ ధూమపానం నిషేధిస్తూ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. 2003లో కోస్టా చట్టం అమలులోకి తెచ్చింది. బహిరంగ ధూమపానం చేయడం నేరం మొదట ప్రజలకు అవగాహన కల్పిస్తాం. తర్వాత చర్యలు తీసుకుంటాం. తదుపరి జరిమానా విధిస్తాం. అలాగే బహిరంగ మద్యపానం సేవించి వారి పైన కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తాం. ఇప్పటివరకు 65కేసు నమోదు చేశాం.

విశాలాంధ్ర: బైక్‌పై హెల్మెట్లు లేకుండా సెల్ఫోన్లు మాట్లాడటం, రాంగ్ రూట్‌లో దుసుకెళ్తున్న వారికి మీరిచ్చే సందేశం?

ఎస్ఐ: నిర్లక్ష్యంగా అతివేగంతో వాహనాలు నడిపి అమాయకుల ప్రాణాలతో చెలగటం ఆడితే యువతను ఉపేక్షించం. అలాంటి వారిని గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ , వాహనాలు తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్‌లు చేపడుతున్నాం. లైసెన్సులు, వాహనాల సంబంధించి సరైన పత్రాలు లేకుంటే పట్టుబడిన వారిపై జరిమానాలు, కఠిన శిక్షలతో పాటు కేసులు పెడుతున్నాం.

విశాలాంధ్ర: సైబర్ నేరాలపైన ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు?

ఎస్ఐ: సైబర్ నేరాలు దేశంలో, రాష్ట్రంలో ఎక్కడైనా జరగవచ్చు. నేరగాళ్లు డిజిటల్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ నేరాలు జరిగిన గంటలోపు పోలీసులకు ఫిర్యాదు చేయాలి. విద్యార్థులు చదువుతోపా టు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని తమ తల్లిదండ్రులకు వివరించాలని. తెలియని నెంబర్లుతో ఫోన్ చేసి బ్యాంక్ ఓటీపీలు, గాని మీ వ్యక్తిగత సమాచారం కానీ ఇవ్వద్దు. అలాంటి ఫోన్ కాల్స్ వస్తే భయపడకుండా వెంటనే 112 లేదా 1930కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి. అందువల్ల రికవరీ చేయడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది.

విశాలాంధ్ర: మండలంలో ఎన్ని ఫ్యాక్షన్ గ్రామాలు ఉన్నాయి..? ఆ గ్రామాలలో ఎలాంటి చర్యలు చేపడుతున్నారు..?

ఎస్ఐ: మండలంలో మొత్తం నాలుగు ఫ్యాక్షన్ గ్రామాలు ఉన్నాయి. అవి బిదినంచెర్ల, కసునూరు, హిమ కుంట్ల, దిద్దే కుంట. ప్రస్తుతం దిద్దేకుంట గ్రామంలో పోలీసులతో పికెట్లు ఏర్పాటుచేశాం. ప్రస్తుతం ఫ్యాక్షన్ గ్రామాల్లో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి.

విశాలాంధ్ర: మండలంలో శాంతిభద్రత విషయంలో ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఎస్ఐ: గ్రామాలలో ఉదయం, సాయంత్రం, రాత్రి వేళలో గస్తి నిర్వహిస్తున్నాం. పాతకక్షలు ఉన్న ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తున్నాం. గ్రామాలలో ఫ్యాక్షన్ ప్రోత్సహించిన, అల్లర్లకు, గొడవలకు పాల్పడిన వారి పైన బైండవర్ కేసులు నమోదు చేస్తున్నాం.

విశాలాంధ్ర: మండలంలో ఎంత మంది రౌడీ షీట్లను గుర్తించారు? వారికి ఎలాంటి కౌన్సిలింగ్ ఇస్తున్నారా?

ఎస్ఐ: మండలంలో 44మంది రౌడీ షీట్లను గుర్తించాం. ప్రతి నెల కౌన్సిలింగ్ ఇస్తున్నాం. తమ భార్య, పిల్లల జీవితాలను, కుటుంబాలను నాశనం చేసుకోకుండా గుర్తుపెట్టుకుని అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి.

విశాలాంధ్ర: స్టేషన్లో సిబ్బంది కొరత ఏమైనా ఉందా?

ఎస్ఐ: ప్రస్తుతం సిబ్బంది కొరత ఏమి లేదు. ఇటీవల జరిగిన బదిలీలలో ఇంకా సిబ్బంది రావాల్సి ఉంది.

ఏవీఆర్ పాఠశాల విద్యార్థి కిక్ బాక్సింగ్‌లో స్వర్ణం సాధించాడు

విశాలాంధ్ర-బద్వేల్: పాఠశాల విద్యార్థి యగ్నేష్, కడప డిస్ట్రిక్ట్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బద్వేలు లో జరిగిన 3వ ఇంటర్ డిస్ట్రిక్ట్ కిక్ బాక్సింగ్ ఎంపికల పోటీల్లో స్వర్ణ పతకాన్ని సాధించి, రాబోయే జాతీయ ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక అయ్యాడు. తన అద్భుతమైన ప్రతిభతో కఠినమైన సాధనతో యగ్నేష్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడంతో పాటు జాతీయ స్థాయిలో పోటీ చేసేందుకు అవకాశం పొందాడు. ఈ విజయంతో పాఠశాలకే కాదు, బద్వేలు ప్రాంతానికే గర్వకారణంగా నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం యగ్నేష్‌ను అభినందించింది. సోమవారం, ప్రిన్సిపల్ సురేష్ బాబు వెంకటసుబ్బయ్య, వైఎస్ఆర్ కడప డిస్టిక్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, యగ్నేష్‌ను వ్యక్తిగతంగా అభినందించి, అతని కృషిని క్రీడా నైపుణ్యాన్ని ప్రశంసించారు.

అలింకో వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-లింగాల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన అలింకో వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు వంద మందికి పైగా వికలాంగులు, వయోవృద్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. వీరందరూ వివిధ రకాల ఉపకరణాలకు అర్హత సాధించారు. వైద్యనిపుణులు శివ, ఆశిష్, పట్నాయక్(కాన్పూర్), జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ పునరావాస అధికారి శ్రీకాంత్, వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షులు డాక్టర్ రఘునాథరెడ్డి, హైస్కూలు ప్రత్యేక విద్యాసహాయకులు నారాయణమ్మ, విజయలక్ష్మి, వరలక్ష్మి, ఫిజియోథెరపిస్టు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్ పర్యవేక్షణ

విశాలాంధ్ర-బద్వేల్: బద్వేల్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కె, ఎస్‌వివిన్ ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్ సోమవారం సందర్శించిన ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి బద్వేల్ డాక్టర్ మల్లేష్, ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.మల్లేష్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకము ప్రైవేట్, గవర్నమెంట్ ఆసుపత్రి నందు స్కానింగ్ సెంటర్ నందు ఆడ మగ అనే లింగ నిర్ధారణ చేసినట్లయితే చర్యలు తీసు కొనబడునని, లింగ నిర్ధారణ చెప్పినట్లయితే చెప్పిన డాక్టర్‌కు జైలు శిక్ష జరిమానా విధించబడును ప్రోత్సహించిన వారిని కూడా జరిమానా జైలు శిక్ష విధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ ఆడ మగైనా ఇద్దరు సమానులే అని ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం ఆడపిల్లను పుట్టనిద్దాం ఆడపిల్లను రక్షిద్దాం అనే నినాదంతో ఆడపిల్లలను మగవారితో సమానంగా చూసి ఆడపిల్లల యొక్క నిష్పత్తిని సమాజంలో పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లేష్ మహేశ్వర్ రెడ్డి డాక్టర్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ శివరాం రెడ్డి స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రాజయోగ సాధనతోనే మానసిక ప్రశాంతత

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక విజయనగరం వీధిలోని ఓం శాంతి భవ ణంలో సోమవారం ఏర్పాటుచేసిన ఆత్మీయ స్నేహ మిలనం కార్యక్రమము బెంగుళూరు నుండి విచ్చేసిన ఆంధ్ర, కర్నాటక సబ్ జోన్ డైరెక్టర్ తపో మూర్తి బీకే లీలా దీదీ, బీకే శాంత, సుశీల, సౌజన్యలు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. తపో మూర్తి బీకే లీలా దీదీ మాట్లాడుతూ భారతీయ ప్రాచీన గృహస్థ ధర్మానికి చెందిన రాజయోగం యొక్క విశిష్ట తను తెలుపుతూ 80సంవత్సరాల క్రితం ఉన్న ఉమ్మడి కుటుంబాలు కుటుంబంలో అన్యోన్యతలు, అప్యాయనురాగాలు ప్రేమలు, విలువలు, ఇప్పటి కుటుంబ వ్యవస్థలో నానాటికి కనుమరుగైపోతున్నాయని తెలిపారు. పవిత్ర గృహస్థ ధర్మానికి చెందిన రాజయోగం మానవహితానికి, మనో వికాసానికి, స్వీయ ఉన్నతికి, జీవన సమతుల్యతకు ఓ అద్వితీయమైన దివ్య ఔషధం అని తెలిపారు. కుటుంబ విలువలు సత్సంబంధాలు, సుఖసంతోషాలు, బాంధవ్యాలతో మిళితమైన ఈ రాజయోగ జీవనం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. రాజయోగంలోని మన్మనాభవ ప్రక్రియ ద్వారా నస్వరమయ్యే శరీరంపై మమత్వం తొలగుతుందని, కామ, క్రోమ, లోభ, మోహ, అహంకారాలు తొలుగుతాయని ఆత్మచింతనా, మనోనిచ్చలతతో పరమేశ్వరున్ని ధ్యానించడం వల్ల మానసిక ప్రశాంతతను పొందవచ్చు అన్నారు. ప్రతి నిత్యం జ్ఞాన యోగ, ధారణ, సేవలతో జీవితంలో ఎదురయ్యే పలు సవాళ్లను, ఊహించని పరిణామాలను, తట్టుకునే మనోబలం, ఆత్మస్థైర్యం, స్వీయ క్రమశిక్షణను పెంచుకోవచ్చు అని తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా ఆరావళీ పర్వతాల నుండి తెచ్చిన యజ్ఞో పవిత్రమైన పవిత్ర కంకణాలను, రక్షలను లీలా దీదీ ప్రతి ఒక్కరికి కట్టారు.

విలువల విద్య పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ సోమవారం విద్యార్థులకు విలువల విద్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించే విధంగా, సంస్కారవంతమైన విషయాలతో పాటు శతక సాహిత్యంలోని కొన్ని పద్యాలను ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు సూచనలతో విలువల విద్య పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వినయము, నిజాయితీ, కుటుంబ సంబంధాలు విద్యార్థులకు తెలియజేయడంతో పాటు సమాజ హితానికి పాటుపడాలనే విషయం విద్యార్థి దశలోనే వారిలో ఆలోచన రేకెత్తించడం ఈ పుస్తకాల ద్వారా సాధ్యపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల, శిల్పి ఆనందచారి, బోగా వెంకట సుబ్బయ్య, విజయకుమారి, మస్తాన్, జీవి ప్రసాదరావు, ఆర్వి రమణమ్మ, జ్యోతి ప్రియ, గొంటుముక్కుల వెంకటరమణ, గీత, గౌరీ, గాయత్రీ దేవి, డాక్టర్ శర్వాణి తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర-రాయచోటి: తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని ఎస్ఎన్ కాలనీ ఆరోగ్య కేంద్రం పరిధిలోని అబ్బవరం సచివాలయం, రాయుడు కాలనీ నందు ఎసిఎం (స్ప్రేయింగ్, స్కూల్ హెల్త్ ప్రోగ్రాం, అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ స్ప్రేయింగ్ ప్రతి ఇంటికి చేయించుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, నీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు. వైద్యాధికారి నవీన్, మలేరియా సబ్ యూనిట్ అధికారి జయరామయ్య, సూపర్వైజర్ నూర్జహాన్, హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్, రామచంద్ర, ఏఎన్ఎం రేష్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల నుంచి ప్రాణహాని ఉంది

- నా కుటుంబాన్ని చంపుతామంటూ బెదిరిస్తున్నారు
- మాకు ఏమైనా జరిగితే అందుకు బాధ్యులు వైసీపీ కుటుంబ సభ్యులే

విశాలాంధ్ర- పులివెందుల: వైసీపీ నాయకుల నుంచి నాకు నా కుటుంబానికి ప్రాణ హాని ఉందన్నారు. తాను టిడిపిలో చేరినందుకు ఆ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక తనను చంపుతామంటూ బెదిరింపు కాల్స్ చేస్తున్నారని మాకు ఏదైనా జరిగితే అందుకు వైయస్ కుటుంబ సభ్యులే కారణమని విలేకరుల సమావే ఎంపీటీసీ విశ్వనాథరెడ్డి ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం బీటెక్ రవి, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిల సమక్షంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేను పార్టీలో చేరడానికి ముందు శుక్రవారం రాత్రి 7:30 ప్రాంతంలో దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి ఫోన్ ద్వారా బెదిరించాడన్నారు. ఎన్నికల సమయంలో నువ్వు ఎలా పార్టీ మారతావు అని పార్టీ మారితే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఫోన్ ద్వారా బెదిరించాడన్నారు. తర్వాత ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పిఎ రాఘవరెడ్డి కూడా ఫోన్ ద్వారా విపరీతంగా బెదిరించాలన్నారు. వైయస్ భాస్కర్ రెడ్డి కూడా తాను కర్నూలుకు వస్తున్నానని నీవు ఎక్కడున్నా నా దగ్గరికి రావాలని ఫోన్ ద్వారా చెప్పారన్నారు . వైయస్ భాస్కర్ రెడ్డి కూడా పార్టీ మారితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తీవ్ర స్థాయిలో హెచ్చరించారన్నారు. తనకు గాని తన కుటుంబానికి గాని ఏదైనా జరగరానిది జరిగితే అందుకు వైయస్ కుటుంబ సభ్యులే బాధ్యత వహించాలని విశ్వనాథరెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి తనకు ప్రాణ హాని ఉందని తనకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆశ్రయించారు. ఎవరు ఎన్ని బెదిరింపు కాల్స్ చేసిన నేను టిడిపిలోనే ఉంటానని పార్టీని వీడే ప్రసక్తి లేదన్నారు. జడ్పిటిసి ఉపయోగి ఎన్నికల్లో తన శక్తివంచన లేకుండా అభ్యర్థి విజయానికి సహకరిస్తానని వారితో చెప్పానని చెప్పారు. బీటెక్ రవి మాట్లాడుతూ వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులుగా ఉండి బెయిల్ పై ఉండి దొండ్ల వాగు శంకర్ రెడ్డి, వైయస్ భాస్కర్ రెడ్డి ఇలా బెదిరింపు ధోరణికి పాల్పడం వారి నీచత్వానికి ఒక నిదర్శనం అన్నారు. ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ వైయస్ కుటుంబ సభ్యులకు కౌంట్ డౌన్ మొదలైందని ఈ జెడ్పిటిసి ఎన్నికలలో వారికి రుచి చూపిస్తామని, ఇక శంకర్ రెడ్డి వైయస్ భాస్కర్ రెడ్డి జైలులోకి పోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు. చేతనైతే ప్రజాస్వామ్య బద్ధంగా ఈ జెడ్పిటిసి ఎన్నికల్లో పాల్గొనాలని ఇలా టిడిపి నాయకులు బెదిరిస్తూ ఉంటే సహించేది లేదన్నారు. రాచమల్లు ప్రసాద్ రెడ్డి కూడా మాట్లాడుతూ పోలీసులను అడ్డం పెట్టుకుని ఎలక్షన్లలో విజయం సాధించాలని టిడిపి నాయకులు ఉన్నారని ఆరోపించారు. మరి మీ నాయకులు ఫోన్లు చేసి మా నాయకుల బెదిరించారని దానికి సమాధానం ఏం చెబుతావని రాచమల్లును నిలదీసి అడగారు. ఈ జెడ్పిటిసి ఉప ఎన్నికలలో టిడిపి అభ్యర్థి లతా రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నదని వైసిపి నాయకులు గెలవలేని స్థితిలో ఇష్టమొచ్చింటూ నిందారోపణలు చేయడం భావ్యం కాదని చెప్పారు.

కోదండ రామాలయ ప్రతిష్టలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని లావనూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయం ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి, సోదరుడు శివ నారాయణరెడ్డిలకు వేద పండితులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామాల్లో కలిసికట్టుగా ఆలయాల నిర్మాణం చేపట్టడం శుభపరిణామం అని, మన సంప్రదాయం కనుమరుగు కాకుండా బండలాగుడు పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవగుడి రాజేష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వర రెడ్డి, లావనూరు నారాయణ రెడ్డి, గండ్లూరు శంకర్‌రెడ్డి, తిమ్మాపురం బాబుల్ రెడ్డి, ఎనుమల చింతల రమేష్ రెడ్డి,చెన్నమనేని పల్లి రామమోహన్ రెడ్డి, నాగిరెడ్డి, కొండాపురం బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై టిడిపి వర్గీయుల దాడి

- ప్రభుత్వం మాది మేము చెప్పినట్లే వినాలి అంటూ టిడిపి నాయకులు హుకుం

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని చింతకాయపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి వైయస్సార్సీపి, టిడిపి నాయకుల మధ్య రేషన్ షాపు మార్పిడిపై ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. ప్రభుత్వం మాది మేము చెప్పినట్లే వినాలంటూ టిడిపి నాయకులు వైఎస్ఆర్సిపి నాయకుడు చింతకాయల ఎల్లయ్యను దుర్భాషలాడి దాడి చేయడంతో దాడిని అడ్డుకోబోయిన చింతకాయల నరసింహులు పై కత్తితో దాడి చేయగా తలకు తీవ్ర గాయమైంది.చింతకాయల శేషాద్రి పై రాడ్ తో దాడి చేయడంతో భుజానికి తీవ్రంగా గాయమైంది.క్షతగాత్రున్ని హుటాహుటిన రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి బంధువులు తరలించారు. వైఎస్ఆర్సిపి నాయకులపై దాడి చేసిన చుక్కా నీలేష్, చుక్కా కొండయ్య, చుక్కా చంద్ర, చుక్కా శశిధర్, చుక్కా మణెమ్మ, చుక్కా వెంకటేష్, చుక్కా చంద్రలపై వైఎస్ఆర్సిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జున్రెడ్డి తెలిపారు.

పెన్నా నగర్‌లో దారుణ స్థితి

- కాలువలు లేక మురుగునీరు రోడ్లపైనే - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మౌళిక వసతుల లేమితో ప్రొద్దుటూరు మండలంలోని సోముల వారిపల్లె పంచాయతీ పరిధిలోని పెన్నానగర్ లో జనజీవనం అస్తవ్యస్థమైందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఆయన పెన్నానగర్ ప్రాంతంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి వీధుల గుండా మురుగునీరు ప్రవహిస్తోందని, ఇలాంటి స్థితిలో ప్రజలు ఎలా జీవించగలరని ప్రశ్నించారు? పాలకులు, అధికారులు నిద్రావస్థలో మునిగిపోయారని, ఓట్లకు ముందు మాత్రమే నేతలకు ప్రజలు గుర్తుకు వచ్చి వరాలు గుప్పిస్తారని, గెలిచిన తర్వాత వీరిని పట్టించుకునే నాధుడే లేరన్నారు. ప్రధానంగా ఇక్కడ మురుగునీటి సమస్య ఎక్కువగా ఉందని కనీసం మురుగు కాలువలు కూడ నిర్మించలేని దుస్థితిలో సోములవారి పల్లె పంచాయతీ ఉందా అని ప్రశ్నిస్తూ... ముమరుగు కాలువల నిర్మాణం చేపట్టకపోవడం వలన ఇక్కడి వీధులు దుర్గంధం వెదజల్లుతూ దోమలకు, పందులకు ఆవాసాలుగా తయారయ్యాయని ఇందువలన ఇక్కడి ప్రజలకు ముఖ్యంగా చిన్నారులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని డెంగ్యూ, టైఫాయిడ్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులు ఇక్కడి ప్రజలను పట్టి పీడిస్తున్నాయని, మురుగుకాలువల లేమితో త్రాగునీరు కూడ కలుషితం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకుల గృహవాసాల దగ్గర చక్కడి సౌకర్యాలతో వీధులు, మురుగు కాలువలు నిర్మించుకున్నారని ఇక్కడి ప్రజలను ఓటర్లుగానే చూస్తున్నారు తప్ప కనీసం మనుషులుగా కూడ గుర్తించడం లేదని ఆయన అన్నారు. పెన్నానగర్ వాసుల సమస్యలకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో తాము పంచాయతీ కార్యలయం వద్ద ధర్నాకైనా సిద్ధమే అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, పెన్నానగర్ వాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

తిన్న చెత్త పన్ను కక్కించాల్సిందే..

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగర పాలక సంస్థలో చెత్త పన్ను వసూలు చేసి కార్పోరేషను జమ చేయకుండా మెక్కిన అవినీతి అధికారులపై కేసు నమోదు చేసి జైలుకు పంపాలని, వారి నుంచి రికవరీ చేసి నగర పాలక సంస్థకు జమ చేయాలని వైఎస్ఆర్ టియుసి, సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. చెత్త పన్ను వసూళ్లు చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్పోరేటర్లు పాకా సురేష్, బాలస్వామిరెడ్డి, షంషీర్, శ్రీరంజన్రెడ్డి, నాయకులు బసవరాజు, వినోద్, టిపి సుబ్బమ్మ, నారాయణమ్మ, త్యాగరాజు, బాబు, సీపీఎం నగర కార్యదర్శి రాం మోహన్రెడ్డి, బి.మనోహర్, కామనూరు శ్రీనివాసులరెడ్డి, దస్తగిరిరెడ్డి, వీరనాల శివకుమార్, చంద్రారెడ్డి, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సవిత, ఎమ్మెల్యేలను కలిసిన బోడెల బాబుల్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం నిమిత్తం పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పోలీట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసుల రెడ్డి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవిలను ప్రొద్దుటూరు టీడీపీ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా పలు విశయాలపై వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి తిప్పరెడ్డి పల్లె దస్తగిరి, సీతంపల్లె సర్పంచ్ చంద్ర, నాగయ్యపల్లె బాలకృష్ణలు పాల్గొన్నారు.

గునకనపల్లి బెల్ట్ షాపుపై పోలీసుల దాడి

విశాలాంధ్ర-లింగాల: మండలంలోని గునకనపల్లి గ్రామంలో గండి కొత్త రాయుడు అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో సీఐ ఎన్.వి. రమణ ఆదేశాల మేరకు హెడ్కానిస్టేబుల్ రాజు నేతృత్వంలో పోలీసులు బెల్ట్‌షాపుల పై దాడి చేసి పది మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి కానూను ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు హెడ్కానిస్టేబుల్ రాజు తెలిపారు.

నిశ్చితార్థ వేడుకలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని ఎంసిఆర్ కళ్యాణ మండపంలో మండలానికి చెందిన మాచిరెడ్డిగారిపల్లి పంచాయితీ తొగురుపల్లికి చెందిన సుంకర సుధాకర్ కుమార్తె తేజశ్రీ రాయచోటి మాసాపేటకు చెందిన యడం ప్రతాప్ కుమారుని సత్యదీప్ ల నిశ్చితార్థ వేడుకలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు హాజరె ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-వాల్మీకిపురం: అరుణోదయ ప బ్లిక్ వెల్ఫేర్ కౌన్సిల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణా కార్యక్ర మాన్ని యువత సద్వినియోగం చేసుకోవాల ని ఆ సంస్థ అధ్యక్షుడు జాకబ్ అన్నారు. ఇ టీవల కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సోమవారం సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సీఎస్ఐ చర్చి ఫాస్టర్ జస్టిన్తో కలిసి జాకబ్ విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ ప్రభుకిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాముల గుడికి మైకు వితరణ

విశాలాంధ్ర-పులివెందుల: ఎర్రగుడిపల్లెలోని రాముల గుడికి మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్ మైక్ వితరణ చేయడం జరిగింది. సోమవారం ఆయన రాముల గుడికి సంబంధించిన ఆలయ కమిటీ వారికి సోమవారం మైకు వితరణ చేయడం జరిగింది. వార్డ్ కౌన్సిలర్ పురుషోత్తం, కోళ్ళ భాస్కర్, కో ఆప్షన్ చంద్ర మౌళి, సూరి, కృష్ణ మూర్తి ఎర్రగుడి పల్లె యూత్ పాల్గొన్నారు.

శిశువుకు తల్లిపాలు బలవర్తకమైన ఆహారం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: శిశువుకు తల్లిపాలు బలవర్తకమైన ఆహారమని, తల్లిపాలు బిడ్డకు సంజీవినితో సమానమని చింతపర్తి పీహెచేసే ఆరోగ్య వైద్యాధికారి మహమ్మద్ రఫి అన్నారు. మండలంలోని చింతపర్తి పీహెచ్సిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల విశిష్టత, ప్రయోజనాలపై తల్లులకు, గర్భిణిలకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాల విశిష్టతతో పాటు పుట్టిన అరగంటలోపే తల్లిపాలను బిడ్డకు ఇవ్వాలని, ఇలా చేయడం వల్ల బిడ్డ ఎంతో ఆరోగ్యంగా ఉంటుందని సూచించారు. వైద్య సిబ్బంది అరుణ, భానుబి, శామిమ్, రాణి, అశావర్కర్లు కిరణ్, నీలావతి, అంగన్వాడీలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర-రాజంపేట: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి రాజంపేట మండలం జి నాగలక్ష్మి అన్నారు.సోమవారం సమాచార హక్కు చట్టంపై మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా పౌరుడిగా వారికి కావాల్సిన సమాచారాన్ని అన్ని శాఖల నుండి పొందవచ్చు అన్నారు. కావాల్సిన సమాచారాన్ని ప్రతి శాఖలో సంబంధిత పౌర సమాచార అధికారికి దరఖాస్తు చేసుకొని పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం..

విశాలాంధ్ర-పులివెందుల: విద్యార్థి సంఘాలు రాజకీయ పార్టీలు పాఠశాల ఆవరణలోకి వెళ్లకుండా నిషేధిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు వెంటనే రద్దు చేయాలని సోమవారం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించ కుండా నిషేధిస్తూ గత శుక్రవారం ప్రభుత్వం విడుదలచేసిందని ఉత్తర్వులను రద్దు చేయాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కి పులివెందులలోని ఆయన స్వగృహంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పులివెందుల ఏరియా నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పాఠశాల ఆవరణలో విద్యార్థి సంఘాలు రాజకీయ పార్టీలను వెళ్లకుండా నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి సహకరించడమేనని ఈ ఉత్తర్వుల వల్ల వారి అక్రమాలు అడ్డు అదుపు లేకుండా విచ్చలవిడిగా విద్యను వ్యాపారం పైపు నడిపిస్తారని, విద్యార్థుల భద్రతపై ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఎమ్మెల్సీ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు, జిల్లా సమితి సభ్యులు బుర్రి ఈశ్వరయ్య, సింహాద్రిపురం మండల కార్యదర్శి అమీర్ భాష, సురేష్ పాల్గొన్నారు.

గర్భవతులకు పోషకాహారంపై అవగాహన

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ఆనిమిక్‌గా ఉన్న గర్భవతులకు ఆ ప్రాథమిక కేంద్రంలో ఉన్న ఆయాలు గర్భవతులను గుర్తించి వారి పేర్లు ఆన్ లైన్ ద్వారా నమోదు చేయాలని జిల్లా మెడికల్ టాస్పోర్ట్ స్పోషల్ టీం మండలంలో పర్యటించారు అందులో భాగంగానే తొట్లపల్లి పలు గ్రామాలలో ప్రకటించి గర్భవతుల యొక్క ఆరోగ్యం పట్ల వారికి పలు సూచనలను ప్రత్యేక అధికారి భూషణ్ కుమార్, స్టాటికల్ ఆఫీసర్ రమేష్ రెడ్డి పర్యవేక్షణలో బ్రహ్మంగారిమఠం వైద్యాధికారి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో టీం ద్వారా గర్భవతులకు అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారి ఆహారం జిల్లాలో ఎక్కువైతే గర్భిణీ స్త్రీలు రక్త హీనత ఎక్కువ గా ఉన్న ఏరియాలలో తిరిగి వారికి మోటివేషన్ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు మంచి ఆహారం తీసుకొని బిడ్డ పెరుగుదలపై పలు సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హాస్పిటల్లో సూపర్వైజర్లు, పుష్పరాజ్ ఆశ సూపర్వైజర్ రమణమ్మ సిహెచ్ఓ భార్గవి ప్రియాంక కోకిల పావని, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిముర్రుపాలు బిడ్డలకు పోషకాహారం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని ప్రతి అంగన్వాడి కేంద్రాలలో ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం చేపట్టాలని అధికారుల ఆదేశాల మేరకు మండలంలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాలు వారోత్సవాలను నిర్వహించడం జరిగిందని అంగన్వాడి సూపర్వైజర్, ప్రత్యూష పేర్కొన్నారు. అందులో భాగంగానే మండలం పరిధిలో ఉన్న మండల కేంద్ర పరిధిలోనే నరసన్న పల్లె, అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలను చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్, ప్రత్యూష మాట్లాడుతూ గర్భవతులకు పుట్టిన బిడ్డకు ఒక గంటలో బిడ్డకు తల్లి ముర్రిపాలు పట్టాలని తల్లిపాలుతో బిడ్డ పోషకాహారం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు బాలింతలు గర్భవతులు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాభ్యాసంలో సంగీతం భాగం కావాలి

విజయభారతి మ్యూజిక్ అకాడమీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లె: విద్యాభ్యాసంలో సంగీతం కూడా భాగం కావాలని ఎమ్మెల్యే షాజహాన్ బాష అన్నారు. సోమవారం సొసైటీ కాలనీ లోని విజయభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ఏర్పాటు చేసిన మ్యూజిక్ అకాడమీ వింగ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే కు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ సేతు, ప్రిన్సిపాల్ నిశ్చల సేతు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయభారతి పాఠశాలలో క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థితిలో ఉండడమే ఇందుకు ఉదాహరణ అన్నారు. విద్యార్థులకు చిన్నతనం నుండే విద్యతో పాటు ఆటలు, పాటలు, క్రీడలు అవసరమన్నారు. సంగీతానికి ముఖ్యం వాయిద్యాలు అవసరమని, అలాంటి మ్యూజిక్ అకాడమీని జిల్లా వ్యాప్తంగా మొదటిసారిగా విజయభారతి పాఠశాల డాక్టర్ ఎన్. సేతు ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు. సంగీతం వల్ల ఒత్తిడిని అధిగమించి, రిలాక్స్ అవుతామన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే సంగీతం లో తర్ఫీదు ఇవ్వాలన్న ఉన్నత ఆశయం తో మ్యూజిక్ అకాడమీని ఏర్పాటు చేయడం స్ఫూర్తి దాయకమన్నారు. డాక్టర్ ఎన్.సేతు విద్యార్థి దశలో సంగీతం లో నిష్ణాతుడు కావడం కారణంగానే ఇంత మంచి అకాడమీని స్థాపించారన్నారు. అనంతరం పాఠశాలలో పని చేస్తున్న మనోహర్ కు సిఎం సహాయ నిధి నుంచి రూ. 5 లక్షల చెక్కును ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, బండి ఆనంద్, డాక్టర్ అజ్మతుల్లాఖాన్, టిడిపి నాయకులు జేసీబీ మధు, వేణు, నవీన్ చౌదరి, రంగస్వామి నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

18 నుండి మిట్స్‌లో బిటెక్ విద్యార్థులకు తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ఈనెల 18వ తేది నుండి ప్రారంభమవుతాయని యూనివర్సిటీ ప్రతినిధి డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. కొత్తగా చేరిన విద్యార్థులం దరూ పేర్కొన్న తేదీన క్యాంపస్‌లో రిపోర్ట్ చేయాలని సూచించారు. కొత్త బ్యాచ్‌ను స్వాగతించ డానికి మరియు విద్యా విధానాలు, క్యాంపస్ జీవితం మరియు సంస్థాగత విలువలతో వారికి పరిచయం చేయడానికి ఒక ఓరియంటేషన్ కార్యక్రమం కూడా నిర్వహించబడుతుంది అని, ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లి తండ్రులు కూడా పాల్గొనవచ్చు అని ఆయన అన్నారు. మిట్స్ యూనివర్సిటీ మొదటి సంవత్సరం విద్యార్థులకు హృదయపూర్వక స్వాగతం పలుకుతుంది అని, మరియు వారి విద్యా నైపుణ్యం మరియు సమగ్ర అభివృద్ధి ప్రయాణంలో వారికి మార్గనిర్దేశం చేయడానికి ఎదురుచూస్తోంది అని ఆయన అన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో కళ్యాణ మహోత్సవము



విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి శ్రీమాత గోవింద మాంబ మాస కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వయించడం జరుగుతుందని ఆలయ ఫిట్ పర్సన్, శంకర్ బాలాజీ పర్యవేక్షణలో దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు సీఈఓ వారి భక్తుల కోరిక మేరకు ప్రతి నెల శుద్ధ ద్వాదశి రోజున శ్రీ మాత గోవింద మామ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మాసకల్యాణం మహోత్సవానికి నిర్వయించినట్లుగా తెలిపారు. స్వాములవారి అనుజ్ఞ ఆయి వున్నది తొలి మాస కళ్యాణ మహోత్సవ కార్యక్రమమును శ్రీ స్వామివారి కుటుంబ సభ్యులు ఉభయ దాతలు స్వాములవారి భక్తులచే శ్రీ విశ్వావసు నామ సంవత్సరం శ్రావణ శుద్ధ ద్వాదశి బుధవారం ఉదయం నుండి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కళ్యాణంలో పాల్గొన్నవారు దంపతులు 2,116 రూపాయలు చెల్లించి దంపతులు పాల్గొనవచ్చు అని శాశ్విత కళ్యాణానికి లక్ష రూపాయలు విరాళాలు చెల్లించవచ్చని అట్ట చెల్లించిన వారి పేర్లు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా బ్యాంకు స్టేట్ బ్యాంకు కి ఆంధ్ర గ్రామీణ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివరాలు మొబైల్ నెంబర్ 9502986023, 9652216023 సంప్రదించవచ్చని వారు తెలిపారు.

సిపిఐ మండల, నియోజకవర్గాల నూతన కమిటీలు ఎన్నిక

విశాలాంధ్ర-మదనపల్లె: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు 6వ మహసభ ఆది, సోమవారాల్లో బి.కొత్తకోట పట్టణం నందు విజయవంతంగా జరిగినది. సోమవారం జరిగిన ప్రతినిధుల సభలో నియోజకవర్గానికి మరియు బి.కొత్తకోట మండల కమిటీలకు నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే నియోజకవర్గంలో నెలకొన్న ఉన్న ప్రజా సమస్యలపై పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ మహసభకు ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు నియోజకవర్గ నిర్మాణ బాధ్యులు టి. కృష్ణప్పలు హాజరైనారు. నియోజకవర్గపు కార్యదర్శిగా తిరిగి ఐదవ సారి ఎస్.మనోహర్ రెడ్డి ని, కార్యవర్గ సభ్యులుగా కే.అంజనప్ప, ఎస్.బషీర్ ఖాన్, జి.రఘునాథ్, ఎం.అష్రఫ్‌అలీ, ఎస్.నిజాముద్దీన్, ఎస్.సలీంభాష,పి.నారాయణస్వామి,ఎస్.తంబయ్యశెట్టి, అమరావతి, ఎం. హరికుమార్, మల్లికార్జున, శంకర, జవహర్ బాబు, తదితరులను మరియు కమిటీ సభ్యులుగా హెచ్. షమీవుల్లా, ఎం.గంగులప్ప, టి.మంజునాథ్, రామచంద్ర వేమనారాయణ, డి.బాబు, కుమార్, రెడ్డప్ప, చౌడప్ప, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే బి.కొత్తకోట మండల కార్యదర్శిగా జి.రఘునాథ్, సహాయ కార్యదర్శిగా ఎస్.జవహర్ బాబులను బి.కొత్తకోట పట్టణ కమిటీ కార్యదర్శిగా ఎం.అష్రఫ్‌అలీ, సహాయ కార్యదర్శిగా వి.మంజునాథ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేసిన భూముల రీసర్వే జాబితా నందు నెలకొని ఉన్న తప్పులను సవరించి, ఎవరి భూములు వారికే ఆన్ లైన్ చేసి రైతాంగంలో నెలకొని ఉన్న భయాందోళనలను పోగొట్టాలని, భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఒక్కొక్క కుటుంబానికి నాలుగు ఎకరాలు చొప్పున సాగు భూములు పంపిణీ చేయాలని, కురబలకోట మండలంలోని ముదివేడు రిజర్వాయర్ కు మూడు రెవిన్యూ గ్రామాల రైతుల నుండి 1800 ఎకరాల భూమిని తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, సదరు భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా బలవంతంగా రిజర్వాయర్ పనులు చేపట్టడం తగదని, వెంటనే వారికి నష్టపరహారం చెల్లించాలన్నారు.

చెరుకూరి వారి అక్రమ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

విశాలాంధ్ర-బద్వేలు: నియోజకవర్గ పరిధిలోని పోరు మామిళ్ల మండలం లోని రంగ సముద్రం పంచాయతీలోని తెలుగుదేశం పార్టీకి చెందిన రంగసముద్రం చెరువు ఆయకట్టు చైర్మన్ చెరుకూరి వీర చంద్రాయుడు భూ ఆక్రమణ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని. అదేవిధంగా 100 కోట్ల రూపాయలు విలువచేసే భూ అక్రమాలపై ఆధారాలతో సహా బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ కు వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చెరుకూరి వారు రంగసముద్రం చెరువుకు సంబంధించిన పంట కాలువలను సైతం చెరువులను ఆక్రమించి కోట్ల రూపాయల భూ ఆక్రమణలు చేశారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకున్న భూమిని అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా త్వరలో చెరుకూరి వారు చేసిన 500 కోట్ల రూపాయల అక్రమ ఆస్తుల కుంభకోణంపై బయట పెట్టి నిరూపిస్తానని ఆయన హెచ్చరించారు.

సచివాలయాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య టాస్క్ ఫోర్స్ బృందం

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేల్ మున్సిపాలిటీ పట్టణ ఆరోగ్య కేంద్రం కొటవీధి పరిధిలోని వల్లెల వారి పల్లివార్డు సచివాలయం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సోమవారం సందర్శించి ప్రభుత్వ వైద్య ఆరోగ్య సేవలు పట్టణ స్థాయిలో ప్రజలకు అందుతున్న తీరును పరిశీలించుటకు వైయస్సార్ కడప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ట్రాన్స్‌పోర్ట్ సోమవారము బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వల్లెలవారిపల్లె వార్డు సచివాలయం సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ ఏ.రమేష్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ రికార్డ్స్ రిపోర్ట్స్ ఆధారంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు కౌమారదశ బాలికల రక్తహీనత డేటా తీసుకొని సంబంధిత వారి వద్దకు వెళ్లి వారికి హిమోగ్లోబిన్ టెస్ట్ నిర్వహించి డేటా చెక్ చేయడమైనది. అనంతరము స్టాఫ్ మీటింగు జరిపి మాతా శిశు సంరక్షణ ఆవశ్యకతపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ నారాయణ హెచ్ఎంఎస్ డేటా పర్యవేక్షకులు రాజశేఖర్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ శాంతికల పాల్గొని రిపోర్ట్స్ అండ్ రికార్డ్స్ అంతర్జాల నమోదును పరిశీలించ డమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మల్లేష్ డాక్టర్ జె వినయ్ కుమార్ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి డాక్టర్ సౌమ్య డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంకయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రమతి హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థిని గెలిపించుకుందాం : అతికారి దినేష్

విశాలాంధ్ర-రాజంపేట: అధిష్టానం ఆదేశాల మేరకు ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికలలో జనసేన పార్టీ పోటీ చేయడం లేదని, కూటమిలో భాగంగా మిత్ర పక్షమైన టీడీపీ అభ్యర్థిని జనసేన నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి గెలిపించుకోవాలని జనసేన పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి అతికారి దినేష్ సోమవారం ఒక ప్రకటనలో పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కూటమి అభ్యర్థి విజయానికి జనసేన శ్రేణులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. జనసేన పార్టీ పేరుతో ఎవరైనా అభ్యర్థులు పోటీలో ఉంటే వారికి, జనసేన పార్టీకి ఎటువంటి సంబంధం లేదని., అలాంటి వ్యక్తులపై పార్టీ క్రమశిక్షణ చర్యలు చేపడుతుందని హెచ్చరించారు. ఉప ఎన్నికలను ప్రతి ఒక్కరు ప్రతిష్టాత్మకంగా తీసుకుని కూటమి నిర్ణయించిన టిడిపి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు.

మునిసిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలి

దాడికి పాల్పడిన విద్యార్థికి న్యాయం చేయాలి
జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించాలి
ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అకిరానందన్

విశాలాంధ్ర-కడప రూరల్ : విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్య వైఖరి గా వ్యవహరిస్తున్న మునిసిపల్ హైస్కూల్ మెయిన్ ప్రధానోపాధ్యాయురాలు పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ కడప నగర అధ్యక్షులు అకిరా నందన్ డిమాండ్ చేశారు. సోమవారం కడప జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ కడప నగర సమితి ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. కడప నగరంలోని మునిసిపల్ హై స్కూల్ (మెయిన్) లో శనివారం శివ భార్గవ్ అనే విద్యార్థిని స్కూల్ వాలంటీర్ అనే పేరుతో ఇన్సర్ట్ చేయలేదని స్కూల్ నుండి బయటికి తీసుకెళ్లి 5 నుండి 6 మంది విద్యార్థులు శివ భార్గవ్ పై దాడికి పాల్పడ్డారు. విద్యార్థికి కంటికి గాయమై కన్ను పోయే స్థితికి కారణమైన విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలుకి ఫిర్యాదు చేయడానికి తల్లిదండ్రులు వెళ్తే ప్రధానోపాధ్యాయురాలు నిర్లక్ష్య వైఖరి చూపిస్తూ నాకేం సంబంధం లేదు. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి ఎవరికి కంప్లైంట్ చేస్తారో చేసుకోండి అని నిర్భయంగా దుర్భాషలాడారు. పాఠశాలలోని విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులను చిన్న చూపు చూస్తున్న ప్రధానోపాధ్యాయురాలుపై జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్యగా డిమాండ్ చేస్తున్నామన్నారు. చర్యలు తీసుకొని పక్షాన తీవ్ర ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు అభిరామ్, నిఖిల్, శివ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో సమర్థులు ఉపాధ్యాయులే : డిప్యూటీ డిఇఓ రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-కడప : కడప గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీలో జరుగుతున్న కెజిబివి సబ్జెక్టు టీచర్ల శిక్షణ క్యాంపును పరిశీలించుటకు వచ్చినటువంటి డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి ట్రైనింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులతో మాటాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కెజిబివి డిప్యూటీ డైరెక్టర్ దేవరాజు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజంలో ప్రముఖమైన వారన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో సమర్థులు అన్నారు. వృత్యంతర శిక్షణ ఉపాధ్యాయులను మరింత సమర్థవంతులుగా, నైపుణ్యం గలవారీగా మార్చడం ద్వారా వారు ఈ సమాజానికి మరింత ఉపయోగ పడతారన్నారు. కడప జిసిడిఓ దార్లర్ల రూత్ ఆరోగ్య మేరి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న రెండవ రోజు క్యాంపును పరిశీలనకు ఏ ఎమ్ ఓ వై వీరేంద్ర రావు , ఏఎస్ ఓ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫ్రెషర్స్‌కి ఓరియంటేషన్

విశాలాంధ్ర-రాయచోటి: శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ డా.పి.శంకర్ విద్యార్థులను ఉద్దేశించి విలువైన సూచనలు అందించారు. ప్రాజెక్టుల రూపకల్పనలో నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పరి శోధనల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా ఈ సంస్థ సాంకేతిక విద్యలో నూతన ప్రథమాలను నెలకొల్పింది. ఎన్ఏఏసి బిం గ్రేడ్, అటానమస్ హోదా కలిగిన ఈ కళాశాల, తల్లిదండ్రుల కలలను నిజం చేసేందుకు నాణ్యమైన విద్యను అందిస్తోంది. విద్యార్థుల కోసం పరిశ్రమలకు అనుగుణంగా కోడింగ్, ప్రోగ్రామింగ్ శిక్షణలు ఇవ్వడమే కాక, శిక్షణ సంస్థలతో భాగస్వామ్యం ద్వారా 100 శాతం ప్లేస్‌మెంట్లకు అవకాశాలు కల్పిస్తున్నాం. అనంతరం అకాడమిక్, నాన్-అకాడమిక్ ప్రతిభ గల విద్యార్థులకు గుర్తింపుగా జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డైరెక్టర్ హీరా రాజ్‌పుత్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల బానిసలుగా కాకుండా, విలువలతో కూడిన విద్యను అభ్యసించి, లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డా.వి.వెంకటరమణ, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ హెడ్ డా.ఎన్.నాగేంద్ర, శాఖాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్లాప్ అంతా అవినీతిమయమే..

చెత్త వసూళ్ళ అక్రమాలను నిగ్గుతేల్చాలి
కలెక్టరేట్‌లో డిఆర్ఓకు సిపిఐ వినతి

విశాలాంధ్ర-కడప రూరల్: కరోనా కష్ట కాలం నుండి గత ప్రభుత్వం ప్రారంభించిన క్లాప్ చెత్త పన్నుల వసూళ్లలో కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కోట్లాది రూపాయల అవినీతి.జరిగిన నేపథ్యంలో ఉన్నత స్థాయి దర్యాప్తు ద్వారా జనం సొమ్ముకు.. జనానికి జవాబుదారీతనంగా పారదర్శకంగా అక్రమాలను నిగ్గు తేల్చాలని సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడుకు సిపిఐ ప్రతినిధి బృందం నగర కార్యదర్శి వెంకట శివ, సహాయ కార్యదర్శి శంకర్ నాయక్, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, నారాయణ, చంద్ర లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ మోడీ ఆదేశాల మేరకు జగన్ ప్రభుత్వం కరోనా కష్టకాలంలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించి మున్సిపల్ చట్ట సవరణలు చేపట్టి 197, 198,199 జీవోలు తీసుకొచ్చారన్నారు. ఈ జీవోల ప్రకారం ప్రతి ఏటా ఆస్తి పన్ను పెంపు, చెత్త పన్నుతో సహా ఐదు రకాల కొత్త పన్నులు యూజర్ చార్జీలు విధించే, ప్రజలపై అదనపు భారాలు మోపే విధానాలకు 06/04/21, 21/06/2021 న జరిగిన జనరల్ బాడీ సమావేశాల్లో కడప మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం ఇళ్లకు 90 రూపాయలు, తోపుడు బండ్లు, టీ స్టాల్సు,హాస్పిటల్స్, హోటల్స్, వ్యాపార వాణిజ్య వర్గాల వారికి నెలకు 200 రూపాయల నుండి 15 వేల రూపాయల వరకు చెత్త వసూళ్ళు చేసేందుకు నిర్ణయించారన్నారు. నాడు చెత్త బుట్టల కొనుగోళ్లలోనూ, చెత్త బండ్ల ఏజెన్సీ కాంట్రాక్టర్కు జనరల్ ఫండ్ నుంచి కూడా డబ్బులు చెల్లించి పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయన్నారు. మున్సిపల్ సేవలను క్రమంగా వ్యాపారం చేసిన పాలకులు జనం నుంచి నేరుగా చెత్త పన్ను వసూళ్ళు చేపట్టి అక్రమాలు భారీగా చోటు చేసుకున్న నేపథ్యంలో నాటినుండి నేటి వరకు జరిగిన చెత్త వసూళ్ళ పై ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే సీరియస్‌గా స్పందించి ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టి అక్రమాలను వెంటనే నిగ్గు తేల్చాలని, అక్రమార్కుల భరతం పట్టాలన్నారు.

సంక్షేమ పాలనలో దేశానికే దిక్సూచి సీఎం చంద్రబాబు

ఎమ్మెల్యే జహా,ఆర్.జె.వెంకటేష్ ప్రశంసలు
కొత్తగా మంజూరైన వితంతు పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-మదనపల్లె : సీఎం చంద్రబాబు నాయుడి సంక్షేమ పాలన దేశానికే దిక్సూచిగా నిలిచిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా, టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ పేర్కొన్నారు.సోమవారం నిమ్మనపల్లి ఎంపీడీవో కార్యాలయం నందు నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్లను అధికారులు,స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలను సకాలంలో అమలు చేసి ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు.అనంతరం ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఓవైపు రాష్ట్ర అభివృద్ధి,మరోవైపు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన సాగుతోందన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ కావడంతో ప్రజల జీవితాల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు.ఏడాది పాలనలో ప్రజలకు సుపరిపాలన అందించామన్నా రు.ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ,ఉచిత గ్యాస్ సిలిండర్లు,అన్నా క్యాంటీన్లు వంటి పథకాలు దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయమన్నారు.వైకాపా పాలనలో ప్రజా రాజధాని అమరావతి,ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తిగా మందగించిపోయాయన్నారు.మళ్లీ వాటి పనులు పునఃప్రారంభమై శరవేగంగా జరుగుతున్నాయన్నారు.దీంతో ప్రపంచ మేటి పారిశ్రామిక దిగ్గజాల దృష్టి ఏపీపై పడిందన్నారు.లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు వారి సుముఖంగా ఉన్నారని తెలిపారు.ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చొరవతో అనేక నూతన పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయన్నారు.ఇక ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో మదనపల్లి నియోజకవర్గం ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు.ముఖ్యంగా నిమ్మనపల్లి మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని,మండలంలో మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నారని కొనియాడారు.ఆయన సారాధ్యంలో మున్ముందు నియోజకవర్గం గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని ఆర్.జె ధీమా వ్యక్తం చేశారు.నూతనంగా వితంతువులు పెన్షన్లు మంజూరు వారికి కొండంత భరోసా లభించిందన్నారు.శరవేగంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు మంచి జరుగుతుంటే వైకాపా నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు.ఇప్పటికైనా వారి విధానాలను మార్చుకోవాలని హితోపదేశం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రెడ్డెప్ప రెడ్డి,సుజాత, మునిరత్న సుధాకర్ రావు,శ్రీపతి,ఓబుల్ రెడ్డి,మాజీ సర్పంచులు రమణ,రఫీ,రాజానాయుడు మధు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బోయకొండమ్మ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఎదురుగా అక్కంపల్లి జగనన్న కాలనీలో రెండు రోజులుగా బోయకొండమ్మ నూతన ఆలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి శైవాగమ వేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మంగారిమఠం అప్పసముద్రం శంకరాచార్యులు వేద పండితులతో గణపతి పూజ, యాగశాల ప్రవేశం,మృత్య గ్రహణం,కలశ స్థాపన,సాయంత్రం ప్రదోషకాల పూజలు,కుంకుమార్చన, అభిషేకం,వేద పారాయణం, వేద పారాయణం,జలాదివాస షోడ షోప చారపూజలు లక్ష్మీదుర్గ చండీహోమములు, మంగళహారతి, సాయంత్రం 4 గంటలకు అమ్మవారి గ్రామోత్సవం మూలమంత్ర హోరీమములు,రాత్రి అమ్మవారికి ధాన్య దివానం సయ్య దివానము పుష్ప దివాసనంనారికేశ కుష్మ డంబలి తీర్థప్రసాదాలు,సోమవారం విగ్రహ ప్రతిష్టలో భాగంగా వాస్తుపూజ,గర్త పూజ,యంత్ర పూజ,యంత్ర స్థాపన,8 గంటల నుండి సూర్యచంద్రా లక్ష్మీ దుర్గ సరస్వతి కళాన్యాసము ప్రాణ ప్రతిష్ట,దేవాలయ ప్రవేశము, అమ్మవారి పూజ,అనంతరం వచ్చిన భక్తులకు బోయకొండమ్మ తల్లి దర్శనం అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, టీడీపీ మండల సీనియర్ నాయకులు చప్పిడి రమేష్ నాయుడులు అన్నదాన ప్రసాదాలను ఏర్పాటు చేశారు.

ఎండిపోతున్న పైర్లను కాపాడాలి :ఏపీ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముద్దనూరు మండల సమితి ఆధ్వర్యంలో పెనికలపాడు చెరువుకు నీరు విడుదల చేయాలని కోరుతూ రాలేదు నగిరి ప్రధాన కాలువ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎం.వి సుబ్బారెడ్డి, మాజీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధం ఇల్లూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పెనికలపాడు, రాజుల గురువాయ పల్లె, ఏర్పుచర్ల,నొసంవారిపల్లి, తదితర గ్రామాల రైతులతో చర్చించి గాలేరు నగరి ప్రధాన కాలువ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా వామి కొండ రిజర్వాయర్ కింద పంట కాలవలు పూర్తయి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని గత పది సంవత్సరాల నుండి పంట కాలవలు పిల్ల కాలవలు నిర్మాణం చేపట్టకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడు శ్రీశైలం నాగార్జున సాగర్ ప్రకాశం బ్యారేజీ పులిచింతల అన్ని ప్రాజెక్టులు నిండి నీటిని రాయలసీమ ప్రాంతంలోని చెరువు లకు నింపడం ద్వారా ప్రస్తుతం వర్షాభావం పరిస్థితుల్లో రైతాంగానికి మేలని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్ర మంలో రైతు సంఘం ముద్దనూరు మండల ప్రధాన కార్యదర్శి రఘు నాథరెడ్డి, రైతులు రామ శివారెడ్డి, ఆర్ మహేశ్వర్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డిలో పాల్గొన్నారు.

ప్రచారంలో జోరు పెంచిన టిడిపి అభ్యర్థి లతా రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల రూరల్ జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా సోమవారం పులివెందుల మం డలంలోని ఎర్రిపల్లె, తుమ్మలపల్లె గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ బీసీ సంక్షేమ, జౌళి శాఖ మంత్రి వర్యులు సవితమ్మ, ప్రభుత్వ విప్ జమ్మల మడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పూత్తా చైతన్య రెడ్డి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించిన జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి ల తా రెడ్డి. జెడ్పిటిసి అభ్యర్థిగా నిలబడ్డానని తెలుగుదేశం గెలుపు అభివృద్ధికి సోపానమ ని ప్రతి ఒక్కరు విజ్ఞతలతో టిడిపికి ఓటు వేయాలని కోరారు. రాష్ట్ర మార్కఫైడ్ డైరె క్టర్ శశిభూషణ్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లి పాలు బిడ్డకు మంచి ఆరోగ్యం

విశాలాంధ్ర-సుండుపల్లె: రాయవరం ఆరో గ్య కేంద్రంలోని చేరుకువాండ్లపల్లి అంగ న్వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వా రోత్సవాలలో భాగంగా గర్భవతులు, బాలింతలు, 5ఏళ్ల లోపు పిల్లల తల్లు లకు డాక్టర్ శేఖర్‌రెడ్డి అవగాహనా కార్య క్రమం నిర్వహించారు. ఆశా కార్యకర్త నాగారత్న, అంగన్వాడీ టీచర్ రవణమ్మ పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా కూటమి నాయకుల విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల జడ్పిటిసి రూరల్ స్థానానికి జరగబోయే ఉప ఎన్నికకు సోమవారం కూటమి నాయకులు తుమ్మలపల్లిలో విస్తృతంగా ప్రచారం నిర్వ హించారు. పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, బిజెపి నాయకులు శశి భూషణ్ రెడ్డి భాను ప్రకాష్ కలిసి తుమ్మలపల్లెలో వీధి వీధి నా తిరుగుతూ పులివెందుల జడ్పిటిసి అభ్యర్థి మా రెడ్డి లతారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గడిచిన ఎన్నికలలో మీ ఓట్లను దండుకొని వైయస్ కుటుంబ సభ్యులు ప్రజలను మోసం చేస్తూ వస్తున్నారన్నారు. ప్రజలకు అభివృద్ధి చేయకుండా వారి లాభార్జనే ధ్యేయంగా పనిచేస్తూ వచ్చారని, ఇటువంటి వారిని క్షమిస్తే రాబోయే రోజుల్లో చాలా నష్టపోవాల్సి వస్తుందన్నారు. ప్రచారంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి బీటెక్ రవిల ప్రచారం నిర్వహిస్తుంటే టిడిపి క్యాడరు ఆనందం వ్యక్తం చేశారు.

కడప నగర పాలక సంస్థలో అధికారుల వింతపోకడ

- దొంగ రసీదులు సృష్టించి కోట్లు కొట్టేసిన వారిపై కేసులు లేవా?
- పేకాట రాయుళ్లపై కేసులా?

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగర పాలక సంస్థ అధికారులు వింత పోకడలు ప్రదర్శిస్తున్నారు. దొంగ రశీదులు సృష్టించి కోట్ల రూపాయలు కాజేసిన వారిని వదిలేసి, పేకాట రాయుళ్లపై కేసులు నమోదు చేసి చేతులు దులుపు కుంటున్నారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్త పన్ను రద్దు చేసింది. అయితే కొంత మంది మునిసిపల్ సిబ్బంది దొంగ రశీదులు సృష్టించి కోట్ల రూపాయలు దండు కున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంలో పాలకవర్గం కానీ, అధికార యంత్రాంగం గాని సీరియస్ గా తీసుకోవడం లేదు. సిబ్బంది కోట్ల రూపాయలు అక్రమంగా చెత్త పన్నులు వసూలు చేస్తుంటే తమకు ఎవ్వరూ ఫిర్యాదు చేయలేదని స్వయంగా మునిసిపల్ కమీషనర్ ప్రకటించడాన్ని చూస్తే మునిసిపల్ యంత్రాంగం పనితీరు పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుండి నగరపాలక సంస్థ దాదాపు రూ.8 కోట్ల రూపాయలు దొంగ రసీదులు ఇచ్చి చెత్త పన్నులు వసూలు చేశారంటూ ప్రచారం నడుస్తోంది. అయితే వైసిపి నాయకులు, కార్పొరేటర్లు కూటమి ప్రభుత్వంలో రూ.8 కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దొంగ రసీదులు ఇచ్చి వసూలు చేశారంటూ ధర్నాలు చేస్తోంది. అధికార టిడిపి పార్టీ మాత్రం చెత్త పన్ను పనులులో వైసిపి పార్టీ 20 22,-23-24 గడచిన సంవత్సరాలలో వైసిపి నాయకుల జేబులల్లోకి కోట్ల రూపాయలు వెళ్లాయని రెండు వర్గాలు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నాయి.

నగరపాలక సంస్థలో ప్రజలు కడుతున్న చెత్త పన్ను కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని అధికారులు సొమ్ము చేసుకుంటే అది బయటికి పొక్కకుండా ఉండేందుకు కొంత మంది నగరపాలక సంస్థ సిబ్బంది పేకాట ఆడుతున్న ఫోటోలను చూపించి ప్రజలను మైమరిపింప చేస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు.. నగరపాలక సంస్థలో కోట్ల రూపాయలు చెత్త రూపంలో ప్రజలు సొమ్మును బొక్కేస్తుంటే అటు వంటి వారిని వదిలేసి కాలక్షేపానికి పేకాడుతున్నామంటూ న్న సిబ్బందిపై కేసులు బనాయించడంపై ప్రజల్లో మరింత చర్చకు తావిచ్చినట్లుంది. ప్రజాధనాన్ని నగరపాలక సంస్థ మోసం చేసి అధికారుల కళ్ళు కప్పి దొంగ రసీదులు సృష్టించి డబ్బులు వసూలు చేసిన వారిని తొలగించామంటూ అధికారులు చేతులు దులుపుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం చెత్త పన్ను వసూలు చేయవద్దంటూ పలుమార్లు అధికారులకు సూచనలు ఇచ్చినప్పటికీ ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి,పదే పదే చెప్పినప్పటికీ చెప్పిన మాటను లెక్కచేయకుండా గుట్టు చప్పుడు కాకుండా శానిటేషన్ అధికారులు అనధికారికంగా రసీ దులు తయారు చేసుకొని నగరపాలక సంస్థ ఆదాయానికి గండి కొట్టారని పలువురు అభి ప్రాయపడుతున్నారు. అంతేకాకుండా గతం లో పాలకవర్గం కూడా సర్వసభ్య సమావే శంలో పేద ప్రజలపై భారం మోపద్దంటూ చెత్త పన్ను వెయ్యొద్దంటూ తీర్మానం కూడా చేశారు. చెత్త పై కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని కమిషనర్ మనోజ్ రెడ్డి విచారణ జరిపితే కార్పొరేషన్ అధికారులు చేయడం వలన తూతూ మంత్రంగా చేశారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.. అక్రమ చెత్త పన్ను వసూళ్లల్లో అవినీతి జరిగిందంటూ వార్తలు రావడంతో పేకాడుతున్న వార్తను బూచిగా చూపించి ఆ గడువులోనే చెత్త పేరుతో దొంగ బిల్లులు సృష్టించి వసూళ్లకు పాల్పడిన వారు కొంత మంది కమర్షియల్ షాపులు, కళ్యాణ మండపాలు, ఎక్కువ మొత్తంలో వసూలు చేసిన వారి దగ్గరికి వెళ్లి మీ డబ్బులు మీకు ఇస్తాం మా పేర్లు చెప్పొద్దంటూ ప్రాదే యపడుతున్నట్లు తెలుస్తోంది..

ఇది లాగా కొనసాగితే ప్రజల సొమ్ము అందరికీ ముట్టినట్లు ప్రజలు అభిప్రాయానికి వస్తారని డబ్బులు తిన్న వారిపై కేసులు నమోదు చేసి తిన్న సొమ్మును రికవరీ చేయకపోతే ఆ నింద ఇటు కూటమి ప్రభుత్వంపై అటు వైసీపీ పార్టీపై ప్రజల్లో చర్చ కొనసాగుతుంది. ఇప్పటికైనా నగరపాల క సంస్థ సిబ్బందితో కాకుండా బయట వ్యక్తులతో నిజాయితీగా విచారణ జరిపి తప్పు చేసిన వారిని శిక్షిస్తే ప్రజల్లో అధికారులకు ప్రజాప్రతినిధులకు విలువ ఉంటుందన్న అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

వడ్డెర జాతికే కాదు ప్రపంచానికే రేనాటి వీరుడు వడ్డె ఓబన్న

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: స్వాతంత్ర్య సమ ర యోధుడు వడ్డెర ఓబన్న జాతికే కాదు ప్ర పంచానికే రేనాటి వీరుడు అని కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి కొనియాడా రు. చిట్వేల్ మండలం మూలరోడ్డు కెకె వడ్డి పల్లి గ్రామంలో వడ్డెర ఓబన్న కాంస్య విగ్ర హం ఏర్పాటుకు సోమవారం వడ్డెరల అధ్వ ర్యంలో ముక్కా వరలక్ష్మి భక్తిశ్రద్ధలతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాటా ్లడుతూ వడ్డెర ఓబన్న ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణు గోపాల్ రెడ్డి వడ్డెర యువకులు, నాయకులు, కూటమి నాయకులు, మహిళలు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బంగారు పతకాలు సాధించిన విఆర్ఓను సన్మానించిన కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: బాక్సింగ్ విభాగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించిన నందలూరు గ్రామ విఆర్ఓ జగదీష్ ను సోమవారం రాయచోటి కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా యువత జగదీష్ ను ఆదర్శంగా తీసుకొని అన్ని రకాల క్రీడలలో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా కృషి చేయాలన్నారు. వీఆర్వో జగదీష్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పథకాలు పొందేలా శిక్షణ ఇచ్చిన ఆయన కోచ్ ఆనంద్ ను కూడా ఈ సందర్భంగా సన్మానించి, మరింత మంది క్రీడాకారులను ఈ స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని సూచించారు.

చెస్ టోర్నమెంట్ విజేత నాగేంద్రబాబు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: కడప, అన్న మయ్య జిల్లాల ఫిజికల్ డైరెక్టర్స్(పిడి)కు నిర్వహించిన చదరంగం(చెస్) పోటీలలో అనంతరాజు పేట జడ్పీ హైస్కూల్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న నాగేంద్రబాబు విజ యం సాధించడం పట్ల ఉపాధ్యాయ బృందం సంతోషాన్ని వ్యక్తం చేశారు.విజయం సాధించిన శుభ సందర్భంగా సోమవారం హైస్కూల్ లో నాగేంద్ర బాబుకు అందరి సమక్షంలో కప్ అందజేసి హృదయ పూర్వకంగా అబినందించారు.ఈ సంద ర్భంగా తెలుగు మాష్టారు సుబ్రమణ్యంరెడ్డి మాట్లాడుతూ చదరంగం (చెస్)ఆటలు మేథస్సు ను పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లలితకుమారి, హిందీ కుమార్, సుధ, జయలక్ష్మి, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొని నాగేంద్రబాబు ను అబినందించారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరుకు చెందిన మాజీ సర్పంచ్ ఏఎస్ హ్యూమయున్ అతని తమ్ముడు షాజహాన్ మాజీ సర్పంచ్ కుమారుడు హబీబ్ బాషాలు చెన్నయ్ ఆసుపత్రికీ చికిత్స కోసం తమ కారులో బయలుదేరారు. సరిగ్గా తిరుత్తణి సమీపంలోని చెన్నై-తిరుపతి జాతీయ రహదారిలోని ఆర్కాడుకుప్పం ప్రాంతంలో ఆగి ఉన్న కంటైనర్ లారీని కారు ఢీకొట్టడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురిలో మాజీ సర్పంచ్ హ్యూమయున్ అక్కడికక్కడే మరణించారు. మిగతా ఇద్దరిని అంబులెన్స్‌లో తిరుత్తణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న తమ్ముడు షాజహాన్ మరణిం చగా, హబీబ్ బాషా చికిత్స పొందుతున్నారు. ఈ విషయంపై కనగమ్మ చత్తిరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మాజీ సర్పంచ్ మృతితో ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

హుమాయూన్ మృతి బాధాకరం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: చికిత్స కోసం చెన్నై వెళు తూ తిరుత్తణి సమీపం కారు ప్రమాదంలో పీలేరు మాజీ సర్పంచ్ హుమయున్ ఆయన తమ్ముడు షాజహాన్ మృతి చెందడం బాధాకర మని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి సంతాపం ప్రకటించారు. వారి కుటుంబా నికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర కడప, అన్నమయ్య జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
కమలాపురం, జమ్మలమడుగు, ఒంటిమిట్ట, దువ్వూరు, వి.యన్.పల్లి, వల్లూరు, చక్రాయపేట, సిద్ధవటం, బద్వేల్ రూరల్, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, గోపవరం, బి.కోడూరు, సి.కె.దిన్నె, కాశినాయన, చిట్వేల్, పుల్లంపేట, చిన్నమండ్యం, కె.వి.పల్లి, కలకడ, కురబలకోట, రైల్వేకోడూరు రూరల్, పీలేరు రూరల్, తంబళ్లపల్లి, నిమ్మనపల్లి, పెనగలూరు, ఓబులవారిపల్లి, మదనపల్లి రూరల్
వివరాలకు: 99855 89444